


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 358 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ గురువారం 29 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-

## పుతిన్, జెలెన్ స్కీలతో మోడీ చర్చలు



### భారత్ గొప్ప దౌత్య విజయమేనా..?

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న సంక్లిష్ట రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తాజాగా రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులు పుతిన్, జెలెన్ స్కీతో ప్రధాని నరేంద్రమోడీ జరిపిన భేటీలు భారత్ ను కీలక స్థానంలో నిలబెట్టాయి. ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో బారత్ పాటించిన సంయమనం, ఆ తర్వాత ప్రదాని మోడీ ఈ ఇద్దరు దేశాధినేతలతో **మిగతా 2లో..**

## బెంగాల్.. బంగ్లాదేశ్ అవుతుందా?



### ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగిసి పడిన విద్యార్థి లోకం

**కోల్‌కతా :** రణరంగంగా కోల్‌కతా వీధులు.. పోలీసుల లాఠీచార్జీలు.. కాల్పులు.. పదుల సంఖ్యలో విద్యార్థులకు తీవ్ర గాయాలు ం మమత రాజీనామాకు.. రాష్ట్ర విడిచి పోవాలని పట్టు ం తెరవెనుక కుట్ర ఎవరిది? పశ్చిమ బెంగాల్. తూర్పు-ఈశాన్య భారతంలో ఉన్న కీలకమైన రాష్ట్రం. అయితే.. కొన్నాళ్ల కిందట.. పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో ఎలాంటి **మిగతా 2లో..**



# పోలవరానికి మోదీ వరం

- పోలవరానికి నిధులు కేటాయించిన కేంద్రానికి కృతజ్ఞతలు
- రాష్ట్రానికి ఇదొక సుదినం...శుభపరిణామం
- 2027 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే లక్ష్యం
- కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి నిధుల కేటాయించడం సంతోషదాయం
- ఆ రెండు ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా లక్ష ఉద్యోగాల కల్పన
- జగన్ లాంటి వ్యక్తి రాజకీయ పార్టీ నడపడం సమాజానికి చేటు
- త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం
- మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఎట్టకేలకు పోలవరానికి భారీ వరం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఏకంగా 12 వేల 500 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుని ఆమోదముద్ర వేసింది. దాంతో మొత్తం పోలవరం ప్రాజెక్ట్ చుట్టూ అల్లుకున్నా ఆటంకాల మేఘాలు తొలగిపోయాయని అంటున్నారు. పోలవరం విషయంలో గత పదేళ్ళగా ఏపీ ప్రజానీకం ఆశగా ఎదురుచూస్తోంది. 2014 లో టీడీపీ అధికారంలోకి వచ్చాక పోలవరం పనులు **మిగతా 2లో..**


### ఏపీలో పింఛనుదారులకు సర్కారు గుడ్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పింఛనుదారులకు శుభవార్త చెప్పింది. ప్రతి నెలలా కాకుండా సెప్టెంబర్ నెలలో ముందుగానే పెన్షన్ ఇవ్వనుంది. ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆగస్టు 31వ తేదీనే పంపిణీ చేయాలని **మిగతా 2లో..**

### సాక్షిపై పరువునష్టం కేసులో లోకేష్

## క్రాస్ ఎగ్జామినేషన్

### 29న విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్న మంత్రి



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**
సాక్షిపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో 29న జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కి మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి హెడ్డింగ్‌తో 2019 అక్టోబర్ 22న సాక్షిపత్రికలో అసత్యాలు, కల్పితాలతో ఓ స్టోరీ ప్రచురించారు. అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈ స్టోరీ వేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని సాక్షికి పంపించారు. సాక్షి ఎటువంటి వివరణ వేయకపోవడం **మిగతా 2లో..**

## వైభవంగా పూజాలమ్మఅమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



4

## నా కుటుంబం కబ్జా చేసినట్లు నిరూపిస్తే'



### రేవంత్ సంచలన వ్యాఖ్యలు!

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**
ప్రస్తుతం తెలంగాణలో "హైడ్రా" వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. చెరువులను ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు **మిగతా 2లో..**

## తాగి వాహనం నడిపితే ఇకపై జైలుకే..



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
తాగి వాహనం నడిపి ప్రమాదం జరిగినప్పుడు అందుకో మీ ఆత్మీయులు కూడా ఉండవచ్చు.. ప్రాణంఖరీదు వెలకట్టలేనిది మీతో పాటు ఎదుటి వారి ప్రాణం కూడా కాపాడండి.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 26 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000/-ల **మిగతా 2లో..**

## సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలి



### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
వ్యాధుల పటిష్ట నియంత్రణకు సంబంధిత శాఖలు చేపట్టాల్సిన చర్యలను సూచించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు **మిగతా 2లో..**

### రాష్ట్రంలో ఉత్పత్తయిన పత్తినంతా

## కొనుగోలు చేయాలి

- మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎస్.సవిత వెల్లడి
- జన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లకు స్పష్టంచేసిన మంత్రి అచ్చెన్న
- పత్తి రైతుకు అండగా ఉంటామన్న అచ్చెన్నాయుడు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కలిగేలా నూతన వంగడాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేస్తేనే సెస్ తొలగిస్తామని పత్తి స్పిన్నింగ్, జిన్నింగ్ వ్యాపారులకు మంత్రులు స్పష్టంచేశారు. పత్తి రైతుల దగ్గర మొత్తం పంట కొనుగోలు చేసేలా సీసీఎల్ కు, కేంద్రానికి లేఖరాయనున్నట్లు వెల్లడించారు. బుధవారం సచివాలయంలో పత్తిలో వ్యర్థాల తొలగింపు, రైతులకు అధిక ధర లభ్యంపై జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లరు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయం విద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులతో మంత్రులు అచ్చెన్నాయుడు **మిగతా 2లో..**

## వినాయక విగ్రహాలుకు అనుమతి తప్పనిసరి



### తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**రాబోవు వినాయక చవితి పండగ సందర్భంగా జిల్లాలో విగ్రహాలు పెట్టుకుని పందిరిలు/మండపాలు ఏర్పాటు చేసుకోవలసిన వారికి పోలీసు అనుమతి తప్పనిసరి. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు - ఘర్షణలకు తావు లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు వంటివి జరిపినట్లయితే కారకులపై తగిన చట్టపరమైన **మిగతా 2లో..**


## వైసీపీ రాజ్యసభ సభ్యుల జంపింగ్ ముహూర్తం ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీకి ఉన్న పదకొండు మంది రాజ్యసభ్యుల్లో కనీసం ఆరేడుగురు పార్టీకి గుడ్ బై చెప్పేందుకు రెడీ అయ్యారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దానికి ఇప్పుడు ముహూర్తం ఖరారయిందని చెబుతున్నారు. జగన్ విదేశీ పర్యటనకు వెళ్లబోతున్నారు. కుమార్తె పుట్టిన రోజుకని ఆయన కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. ఏకంగా ఇరవై ఐదు రోజుల పాటు ఆయన లండన్ లో గడపనున్నారు. ఆయన విదేశీ పర్యటనకు వెళ్లిన తర్వాత ఇక్కడ రాజ్యసభ సభ్యులు కండువాలు మార్చే **మిగతా 2లో..**



### గవర్నర్ గిరీ మీద

## సాయిరెడ్డి ఆశలు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
కేంద్ర ప్రభుత్వం వద్ద విశేష పలుకుబడి ఉన్న వారిలో వైసీపీ ఎంపీ వి విజయసాయి రెడ్డి ఒకరు. ఆయన తన పలుకుబడిని పార్టీ కోసం వాడేవారు. అయితే వైసీపీ ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యాక ఆయన కేంద్ర బీజేపీ పెద్దలతో మరింతగా టచ్ లోకి వచ్చారు అని అంటున్నారు. ఆయన చూపు గవర్నర్ పదవి మీద ఉంది అని ఢిల్లీ సర్కిల్స్ లో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. విజయసాయిరెడ్డి వైసీపీ విజయంలో ఎంతో కీలక పాత్ర పోషించారు. అలాంటి విజయసాయిరెడ్డిని వైసీపీ అధికారంలో ఉన్నపుడు అయితే పూర్తి స్థాయిలో ఉపయోగించుకోలేదు. పైగా ఆయనకు ఇచ్చిన ఉత్తరాంధ్రా వైసీపీ ఇంచార్జి బాధ్యతల నుంచి తప్పించారు. సొంత పార్టీ వారు ప్రత్యర్థి టీడీపీతో కలసి పన్నిన ఈ ప్లాన్ లో విజయసాయిరెడ్డిని కార్నర్ చేశారు **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## పుతిన్, జెలెన్ స్కీలతో మోడీ చర్చలు

జరిపిన చర్చలతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ మరింత పెరిగినట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ప్రపంచ దేశాలు రెండుగా చీలిపోయాయి. పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్ కు అండగా నిలవగా.. కమ్యూనిస్టు దేశాలు, పాశ్చాత్య దేశాల శత్రుదేశాలు రష్యాను సమర్థించాయి. కానీ భారత్ మాత్రం ఈ రెండూ చేయలేదు. ఓవైపు రష్యాతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని కాపాడుకుంటూనే, మరోవైపు ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపాల్సిన అవసరాన్ని పుతిన్ కు పదే పదే గుర్తుచేసింది. అంతే కాదు రష్యాను ఏకాకిని చేసేందుకు పాశ్చాత్య దేశాలు చేసిన ప్రయత్నాలను చమురు కొనుగోళ్ల ద్వారా భారత్ తిప్పికొట్టింది. పుతిన్, జెలెన్ స్కీతో మోడీ భేటీలు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత బద్ధ శత్రువులుగా మారిపోయిన పుతిన్, జెలెన్ స్కీలతో ప్రధాని మోడీ తాజా భేటీలు అంతర్జాతీయంగా భారత్ కు ఉన్న శాంతి ప్రదాత ముద్రను మరింత సుస్థిరం చేసింది. అలీన విధానంతో పాటు శాంతి కాముక దేశంగా భారత్ కు ఉన్న పేరు దీంతో మరింత పెరిగింది. అలాగే శాంతి, సుస్థిరతల విషయంలో భారత్ కు ఉన్న నిబద్ధతను ప్రధాని మోడీ రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షుల చర్చలతో మరోసారి చాటిచెప్పారు. ఓవైపు రష్యా సైనిక సంపత్తి, టెక్నాలజీ, మరోవైపు అమెరికా వాణిజ్యం, రక్షణ సామాగ్రి దిగుమతులు చేసుకుంటున్న భారత్ ఇప్పుడు ఈ రెండు దేశాలకూ వ్యతిరేకం కాదన్న సంకేతాలను ప్రధాని తాజా భేటీలతో ఇచ్చేశారు. ఏపీలో రైతులకు రూ.30వేలు ప్రకటించిన చంద్రబాబు ప్రభుత్వం భారత్ కు దౌత్య విజయం రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అంతర్జాతీయంగా భిన్నవైఖరులు వ్యక్తమవుతున్నా.. రష్యా, అమెరికా ఇద్దరితోనూ సత్సంబంధాలను కొనసాగిస్తామన్న సంకేతం ఇవ్వగలగడం ప్రధాని మోడీ భారత్ కు సాధించి పెట్టిన పెద్ద దౌత్య విజయంగా బావిస్తున్నారు.

## బెంగాల్.. బంగ్లాదేశ్ అవుతుందా?

పరిస్థితులు నెలకొన్నాయో.. అచ్చం ఇప్పుడు బెంగాల్‌లోనూ అలాంటి పరిస్థితులే నెలకొన్నాయనడంలో సందేహం లేదు. ఇక్కడ జరుగుతున్న పరిణామాలను గమనిస్తే.. ఎవరో వెనుక ఉండి ప్రోత్సహిస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందని జాతీయ మీడియా కూడా చెబుతోంది. మంగళవారం.. రాష్ట్ర రాజధాని కోల్‌కతా వీధుల్లో రెండే రెండు అంశాలు కనిపించాయి. భీకరమైన బూట్ల చప్పుళ్లతో పరుగులు పెడుతూ.. లాఠీలకు, తుపాకులు పనిచెప్పిన పోలీసులు. రెండోది.. పోలీసుల బారి నుంచి తప్పించుకుంటూనే ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వ్యతిరేకంగా .. ఉవ్వెత్తున ఎగిసి పడిన విద్యార్థి లోకం. ఎటు చూసినా.. ఈ రెండే కనిపించాయి. ఒక్క కోల్ కతాలోనే కాదు.. కీలక పట్టణం హౌరా, సహా అనేక ప్రాంతాల్లో పశ్చిమబెంగా ఛాత్ర సమాజ్ ఇచ్చిన పిలుపులో భాగంగా విద్యార్థులు రోడ్డెక్కారు. మమతకు వ్యతిరేకంగా ర్యాలీలు తీశారు. తక్షణం ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని కొన్ని చోట్ల అయితే.. మమత రాష్ట్రం వీడిపోవాలంటూ.. ప్లకార్డులు కనిపించడం గమనార్హం. ఈ పరిణామాలు.. రాష్ట్రాన్ని మంగళవారం రోజు రోజంతా అట్టుడికించాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసుల లాఠీ చార్జీల్లో పదుల సంఖ్యలో విద్యార్థులకు రక్తాలు కారాయి. ఒకరిద్దరికి తలలు పగలగా.. చాలా మంది విద్యార్థులకు కాళ్ల ఎముకలు చిట్టిపోయాయి. కాగా.. ఈ ఘటన వెనుక.. బీజేపీ ఉందని.. ప్రతిపక్షాలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు(నిన్నమొన్నటి వరకు మమతను తిట్టిపోసిన పార్టీలు ఇవి) ఆరోపించడం చూస్తే.. తెరవెనుక జరుగుతున్న కుట్ర ఏంటనేది.. ఇట్టే అర్థమవుతోందన్నది జాతీయ మీడియా చెబుతున్న మాట. వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో ఇక్కడ పగ్గాలు చేపట్టాలన్న ఢిల్లీ పెద్దల వ్యూహానికి విద్యార్థులు పావులు గా మారుతున్నారన్నది నగ్న సత్యం అంటున్నారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ కళాశాలలో ఈ నెల 9న జూనియర్‌వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారానికి సంబంధించి కొన్నాళ్ల కిందట రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. అయితే.. ఈ కేసులో అధికార పార్టీ కొందరిని కాపాడుతోందన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. దీంతో కొన్ని శక్తుల చేతిలో విద్యార్థులు పావులుగా మారారు. తాజాగా రెండు రోజుల నుంచి సీఎం మమత రాజీనామా కు పట్టుబడుతున్న విద్యార్తులు(వీరిలో వైద్య విద్యార్థులు లేకపోవడం గమనార్హం) నిరసనకు దిగారు. ఈ నిరసనే సంక్లిష్టతకు చేరుకుని,.. ప్రభుత్వ ఆస్తుల ధ్వంసానికి కూడా దారితీసింది. ఇదిలావుంటే.. బుధవారం రాష్ట్ర బంద్‌కు బీజేపీ పిలుపునివ్వడం గమనార్హం. కాగా, అందరి వేళ్లూ.. కమల నాథుల వైపే చూపిస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దాల్సింది పోయి.. మరింత రెచ్చగొట్టడం గమనార్హం. బంగ్లాదేశ్‌లోనూ.. విద్యార్థుల రగడ.. పొరుగు దేశాల మద్దతుతోనే.. హసీనా..రాజీనామా చేయడం..దేశం వదిలి పారిపోవడం తెలిసిందే.

## మోదీ వరం

కొంతవరకూ సాగాయి. అయితే కేంద్ర సాయం మాత్రం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కి ఆశించిన స్థాయిలో లేదు అన్న మాట ఉంది. పోలవరం విషయంలో ఆనాడు చంద్రబాబు తరువాత జగన్ కూడా కేంద్రానికి విన్నపాలు చేస్తూనే ఉన్నాయి. కానీ నాడు ఫలించలేదు. కానీ ఇపుడు పోలవరం కల సాకారం అయ్యేందుకు ఆస్కారం ఏర్పడింది. దానికి కారణం కేంద్రంలో బీజేపీకి పూర్తి మెజారిటీ లేదు. ఏపీలోని టీడీపీ ఎంపీల మద్దతు అవసరం పడుతోంది. దాంతోనే మోడీని చంద్రబాబు ఒప్పిస్తున్నారు మోడీ కూడా ఏపీ పట్ల గతానికి భిన్నంగా స్పందిస్తున్నారు అన్న భావన వ్యక్తం అవుతోంది. నిజానికి పోలవరం ఎపుడో పూర్తి కావాల్సి ఉంది. కానీ ఆ జాతీయ ప్రాజెక్ట్ ని ఏపీ చేతుల్లోకి తీసుకుంది. ఏపీ ప్రభుత్వం ఖర్చు చేస్తే దానికి రీఇంబర్స్మెంట్ ఇవ్వడానికే కేంద్రం మొగ్గు చూపిస్తోంది. అది కూడా కేంద్రానికి వీలు అయినపుడు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక ఇబ్బందులను చూసుకుంటూ పెట్టాల్సిన ఖర్చు పెడుతోంది. మరో వైపు పెట్టిన ఖర్చు కూడా వెనక్కి రాకుండా పెండింగులో పడిపోతోంది. దాని మీద ఇపుడు కదలిక బాగానే వచ్చింది. మరో వైపు చూస్తే పోలవరం విషయంలో 2014 -19 మధ్య బాగానే పనులు జరిగాయి. ఆ సమయంలో కేంద్రంలో బీజేపీకి టీడీపీ మిత్రుడిగా ఉంటూ ప్రభుత్వంలో ఉంది. అలాగే ఏపీ ప్రభుత్వంలో బీజేపీ మంత్రులు ఉన్నారు. కానీ ఆ తరువాత ఎన్డీయేతో టీడీపీకి కటీఫ్ అయిపోవడంతో పోలవరం కూడా ఆగిపోయింది.

ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక పోలవరం మీద పెద్దగా ఖర్చు చేయలేదు అన్న విమర్శలు ఉన్నయి. దానికి తోడు రివర్స్ టెండర్లకు వెళ్లి కాంట్రాక్టర్లను మార్చడంతో పనులు ఆగిపోయాయి. గైడ్ బండ్ కుంగిపోయింది. డయా ఫ్రం వాల్ కూడా దెబ్బతింది. దాంతో పోలవరం ఎప్పటికి పూర్తి అవుతుంది అన్న చర్చ అయితే సాగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీలో టీడీపీ కూటమి అధికారం చేపట్టిన తరువాత పోలవరాన్ని ఎలా నిర్మించాలి అన్న దాని మీదనే చంద్రబాబు అలోచన చేశారు. పోలవరం సందర్శన తరువాత ఉన్నతాధికారులతో అంచనాలు వేశారు. తర్వాత పలుమార్లు కేంద్రాన్ని కలిసి ప్రాజెక్టు స్థితిగతులపై వివరించారు. డీపీఆర్‌ను ఆమోదించాలని తక్షణం పనుల కొనసాగింపులకు రూ. 12500 కోట్లను విడుదల చేయడంతో పాటు పాత బిల్లులు రీఎంబర్స్ చేయాలని కోరారు. దీంతో కేంద్రం కూడా అన్నీ ఆలోచించే పోలవరానికి వరమిచ్చింది అని అంటున్నారు. ఇక పోలవరం చూస్తే అది నూరు శాతం జాతీయ ప్రాజెక్ట్. మామూలుగా అయితే జాతీయ హోదా ప్రాజెక్టుల్లో 90 శాతం కేంద్రంపది శాతం రాష్ట్రం పెట్టుకుంటాయి. అయితే తర్వాత ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా ఆ పది శాతం కూడా తామే పెట్టుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది. ఈ మేరకు ముందుగా ప్రభుత్వం పనులు చేయించి బిల్లులు పెడితే కేంద్రం మంజూరు చేస్తూ వస్తోంది. అయితే ఈ మధ్య కాలంలో మాత్రం పోలవరం నత్తనడకేసింది. దీంతో ఇబ్బందులు వచ్చాయని అంటున్నారు. మొత్తం మీద ప్రధనితో చంద్రబాబు పదే పదే కలసి చర్చించడం వల్ల నైతేనేమి కేంద్రం వద్ద తన పలుకుబడిని ఉపయోగించడం వల్ల అయితేనేమి పోలవరం ప్రాజెక్ట్ అయితే ఒక కొలిక్కి వచ్చేలా ఉంది. ఇదే తీరున కేంద్రం సాయం చేస్తే మరో మూడేళ్ళకు అయినా ఈ జీవనాడి లాంటి ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని అంచనా వేస్తున్నారు.

## సర్కారు గుడ్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ సర్కారు ప్రకటన విడుదల చేసింది. ఆగస్టు నెలాఖరుకే పింఛన్లు పంపిణీ చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఒకటో తారీఖు ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే అంటే ఆగస్టు 31నే లబ్ధిదారులకు పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఏదైనా కారణంతో తీసుకోని లబ్ధిదారులకు సెప్టెంబర్ 2న పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## క్రాస్ ఎగ్జామినేషన్

నోటీసులకు స్పందించకపోవడంతో నారా లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో తాను అసలు విశాఖలోనే లేనని ఖండించారు. ప్రభుత్వం ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన అతిథి మర్యాదల కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్టని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్ట్ లో ఎటువంటి ప్రోటోకాల్ సౌకర్యాలు తాను స్వీకరించలేదని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో చాలా రోజులుగా వాయిదాలు పడిన ఈ కేసు మంత్రి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్‌తో మళ్లీ మొదలు అవుతోంది.

## నా కుటుంబం కబ్జా చేసినట్లు నిరూపిస్తే'

నిర్మాణాలు చేసినా.. ఏ మాత్రం ఉపేక్షించేది లేదంటూ హైడ్రా విరుచుకుపడుతుంది.. ఉదయాన్నే బుల్డోజర్లతో అక్కడ వాలిపోతుంది.. మధ్యాహ్నానికి పని పూర్తి చేసేస్తున్న పరిస్థితి! ఈ సమయంలో రేవంత్ సర్కార్ పై పలు వర్గాల నుంచి ప్రశంసల జల్లులు కురుస్తుండగా.. ఇంకొంతమంది మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే స్ట్రాంగ్ గా రియాక్ట్ అయిన రేవంత్ రెడ్డి.. అధర్మంపై ధర్మం గెలవాలంటే యుద్ధం అనివార్యం అన్నట్లుగా వ్యాఖ్యానించారు కూడా! ఈ క్రమంలోనే తాజాగా మరోసారి హైడ్రా వ్యవహారంపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన రేవంత్... హైడ్రా దూకుడు ఆగదన్నట్లుగానే స్పందించారు. ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్, చెరువులు, నాళాలపై కూల్చివేతలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లంరాజు నుంచని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంలో పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. కేటీఆర్ తన ఫామ్ హౌస్ కి అనుమతి సర్పంచ్ నుంచి తీసుకున్నట్లు చెబుతున్నారని.. సర్పంచులు ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని రేవంత్ తెలిపారు. అసలు జన్వాడ ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్నట్లు ఎన్నికల అఫిడవిట్ లో కేటీఆర్ ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు.

## తాగి వాహనం నడిపితే ఇకపై జైలుకే..

చొప్పున మొత్తం రూ.2,60,000/- ల జరిమానా.. ఇందులో 9 మంది డ్రైవర్లకు జరిమానా తో పాటు జైలు శిక్షను విధించిన 4వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి జడ్జి గ్రంధి శ్రీనివాస్. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు నమోదు చేశారు. సుమారు 26 మందిపై కేసులు నమోదు చేశారు ఇందులో పట్టుపడిన ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి వారు ముందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున 26 మందికి మొత్తం 2,60,000/- జరిమానావిధించారు. పట్టుపడిన వారిలో తొమ్మిది మంది డ్రైవర్లకు జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా విధిస్తూ తీర్పు చెప్పినారు. ఇందులో కోర్టు ప్రాంగణం ముందు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడిన ఏడు మంది ముద్దాయిలకి జరిమానా తో పాటు 2 రోజులు జైలు శిక్ష విధించారు. అధిక మోతాదులో మద్యం సేవించి కారు మరియు ఆటో నడిపిన మరో ఇద్దరికీ 3 రోజుల జైలు శిక్షగా తీర్పు చెప్పినారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., అభినందించినారు.

## సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలి

చేశారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వ్యాధుల పటిష్ట నియంత్రణకు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. జ్వరాల నియంత్రణపై పర్యవేక్షించేందుకు నిపుణుల కమిటీని మంత్రి సత్యకుమార్ ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియాతో రాష్ట్రంలో ఎవరూ చనిపోకూడదని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు వారానికి ఒకసారి జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమీక్షించాలని మంత్రి సత్యకుమార్? ఆదేశించారు. విష జ్వరాల నియంత్రణపై కమిటీ ఏర్పాటు: జ్వరాల నియంత్రణపై పర్యవేక్షించేందుకు నిపుణుల కమిటీని మంత్రి సత్యకుమార్ ఏర్పాటు చేశారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ సి.హరికిరణ్ ఛైర్మన్‌గా వ్యవహరించే కమిటీలో పంచాయతీరాజ్, పురపాలక శాఖల కమిషనర్లు, ఐటీడీఏ పాడేరు పీవో, మైక్రోబయాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ నిపుణుడు, మరో ఇద్దరు వైద్య నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీకి ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. సీజనల్ వ్యాధులపై పర్యవేక్షణ వ్యవస్థ: మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసులను గుర్తించడం, రిఫర్ చెయ్యడం, చికిత్స అందించడం, తరచూ విజిట్ చేయడం వంటి పనులను నిపుణుల కమిటీ చేపడుతుందని మంత్రి తెలిపారు. పారిశుధ్యం, ఫాగింగ్ వంటి విషయాల్లో స్థానిక నేతల సాయాన్ని తీసుకోవాలని మంత్రి సూచించారు. విష జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వ్యాధులు ప్రబలిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని, విష జ్వరాలను కట్టడి చేయాలని మంత్రి సత్యకుమార్? సూచించారు. కేసులు వచ్చిన వెంటనే కలెక్టర్ల దృష్టికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తీసుకెళ్లాలన్నారు.

## కొనుగోలు చేయాలి

సవిత సమావేశమయ్యారు. పత్తిలో వ్యర్థాల వల్ల ధర తగ్గుముఖంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత పవర్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో 2017-18లో 20.50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి జరగ్గా, 2023-24లో 11.58 లక్షల బేళ్ల ఉత్పత్తికి తగ్గిపోయిందన్నారు. ప్లాస్టిక్, గోనె సంచుల్లో పత్తిని ప్యాకింగ్ చేయడం వల్ల జిన్నింగ్ సమయంలో వ్యర్థాలు బయటపడుతున్నాయన్నారు. దీనివల్ల పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు ధర కూడా తగ్గుతోందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. పత్తి సేకరణ సమయంలో కాటన్ సంచులు వాడకం వల్ల ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పడే అవకాశం ఉండదన్నారు. ఇందుకు వ్యవసాయశాఖాధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని మంత్రి సవిత సూచించారు.

వంద శాతం ఈ క్రాప్ తో పత్తి రైతులకు మేలు : మంత్రి అచ్చెన్నాయుడు

ఈ క్రాప్ లో తప్పనిసరిగా పత్తి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ క్రాప్ లో నమోదు చేసిన పంటనంతా సీసీఐ కొనుగోలు చేయాలన ఆ సంస్థ ప్రతినిధికి స్పష్టంచేశారు. అదే సమయంలో ఈ క్రాప్ లో నమోదు వల్ల ప్రభుత్వం అందించే ఫలాలతో లబ్ధిపొందొచ్చునని రైతులకు అవగాహన కల్పించాలన్నారు.అంతిమంగా రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వెల్లడించారు. పత్తి దిగుడులు పెంపుదల, వ్యర్థాల నివారణపై మహారాష్ట్ర, తెలంగాణలో పరిస్థితులు అధ్యయనం చేసి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పత్తి సేకరణలో ప్లాస్టిక్ వినియోగంపై నివారణకు జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లు ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వచ్చే పత్తిని కొనుగోలు చేయబోమని రైతులకు తేల్చి చెప్పాలన్నారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. అంతిమంగా రైతులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. జ్యూట్ సంచులు, కాటన్ సంచులు వినియోగంలోకి తీసుకురావాలని, రైతులను చైతన్యం చేసేందుకు అధికారులు, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లు యాజమాన్యాలు, సీసీఐ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వినాయక విగ్రహాలుకు అనుమతి తప్పనిసరి

కఠిన చర్యలు తీసుకోబడును. నవరాత్రులలో భాగంగా అన్నింటికీ గణేష్ ఉత్సవ కమిటీల వారిదే పూర్తి బాధ్యత. గణేష్ ఉత్సవ కమిటీలు తప్పక పాటించవలసిన నిబంధనలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసిన జిల్లా ఎస్పీ. పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించ దలచినవారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి. పబ్లిక్ ప్రదేశాలు లో విగ్రహాలు ఏర్పాటు చేయువారు పంచాయతీ వారి అనుమతి తీసుకోవాలి. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వాళ్ళు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను. విగ్రహాల ఎత్తు 5 అడుగుల కి మించి ఉండరాదు. విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాల లో ప్రజలకు గాని ట్రాఫిక్ కు గాని ఎటువంటి ఆటంకాలు కలుగజేయరాదు. పోలీస్ స్టేషన్ ద్వారా సంబంధిత వద్ద అనుమతి తీసుకుని మాత్రమే మైక్ లు, సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలి.ప్రజలు ఎవరూ ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలి. రాత్రి 10.00 గం ల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు. మండపం లో హుండీలు, విలువైన వస్తువులు పెట్టుకున్న ఏడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలి. అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి ఎటువంటి షార్ట్ సర్క్యూట్ లకు తావు ఇవ్వకుండా లైటింగ్ వంటివి పెట్టుకోవాలి. ఇతర మతాల వారికి గానీ వారి ప్రార్ధన మందిరాలు కి గానీ ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి. విభేదాలకు చోటివ్వకుండా శాంతి కమిటీ లు ఏర్పాటు చేసుకోవాలి. బలవంతం గా ఎవరయినా చందాలు వసూలు చేస్తే చట్ట ప్రకారం 308(2), 308(5)గా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడును. మండపానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్ లు, బారికేడ్ లు వంటివి ముందుగానే పెట్టుకోవాలి. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఊరేగింపు సమయంలో, నిమజ్జనం చెయ్యడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించడం, శాంతి భద్రతలు కి భంగం కలిగించడం వంటివి చెయ్యరాదు అటువంటి వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోబడును. ఊరేగింపు తేదీ ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపు లో ఉపయోగించే వాహనాల, డ్రైవర్ ల రికార్డు లు, ఆధార్ కాఫీ లు పోలీస్ వారికి ఇవ్వవలెను. గ్రామాలలో వివిధ కూడళ్లు వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసు వారికి తప్పనిసరిగా తెలియజేసి పై నియమాలు అన్నీ తప్పకుండా పాటిస్తామని నోటరీ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలి.


మారుతినగర్ సుబ్రహ్మణ్యం సినిమాను అద్భుత విజయం చేసిన

## ప్రేక్షకులకు ధన్యవాదాలు

శివజ్యోతిలో యూనిట్ సందడి





రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :

'మారుతినగర్ సుబ్రహ్మణ్యం' సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షక దేవుళ్ళకు చిత్ర యూనిట్ ధన్యవాదాలు తెల్పింది.ఇప్పటి వరకు విలన్, క్యారక్టర్ యాక్టర్ గా చేసిన రావు రమేష్ ప్రధాన పాత్రలో రూపొందిన మారుతినగర్ సుబ్రహ్మణ్యం నవ్వులు పువ్వులు పూయిస్తూ,విజయవంతంగా ప్రదర్శితమవుతోంది.చిత్ర యూనిట్ విజయయాత్రలో భాగంగా రాజమండ్రిలో ఈ చిత్రం ప్రదరిస్తున్న శివజ్యోతి థియేటర్ కి బుధవారం సాయంత్రం విచ్చేసి సందడి చేసింది. లక్ష్మణ్ కార్య రచన,దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేష్, అంకిత్ కోయ,ఇంద్రజ, రమ్య పసుపులేటి, అజయ్, హర్షవర్ధన్, శివన్నారాయణ, అన్నపూర్ణ, ప్రవీణ్ తదితరులు నటించారు. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు.రిషి మర్ల, ప్రసాద్ మర్ల సహ నిర్మాతలుగా ఉన్నారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ భార్య తబిత సుకుమార్ సమర్పించారు. ఇక ప్రమోషన్‌లో అల్లు అర్జున్ పాల్గొనడంతో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. చిత్రం ప్రదర్శిస్తున్న సమయంలో విశాఖ నుంచి యూనిట్ సభ్యులు వస్తారని కానవరం గాయత్రీ కాలేజీ విద్యార్థినులు, కొందరు ఆదిత్య కాలేజీ విద్యార్థులు సినిమాకు వచ్చారు. సినిమా అయిపోయినా ఇంకా చేరుకోలేదు. దీంతో మళ్ళీ సినిమా మొదటి నుంచి ప్రారంభించారు ఇంతలోనే వర్ధమాన నటుడు అంకిత్ కొయ్యా, నటి రమ్య పసుపులేటి, డైరెక్టర్ లక్ష్మణ్ కార్య విచ్చేసి, స్క్రీన్ దగ్గర ఏర్పాటుచేసిన వేదిక దగ్గరకు చేరుకున్నారు. ' ఎంత తొందరగా వద్దామనుకున్నా ఆలస్యమైంది.సినిమా ఎలా ఉంది, బాగుందా, ఇదే థియేటర్ లో మరో రెండు వారాలు ఆడాలి అంటూ ప్రేక్షకులను పలకరించారు. సినిమాలోని ఒక పాట చరణం పాడడంతో ప్రేక్షకులు కూడా గొంతు కలిపారు.తమకోసం వెయిట్ చేసిన గాయత్రీ కాలేజీ విదార్థులకు అంకిత్ కృతజ్ఞతలు చెబుతూ కాలేజీ ఫ్రెషర్స్ డే కి వస్తానని హర్షధ్వానాల మధ్య ప్రకటించాడు. ఈ సినిమాలో ఎకౌంట్ లో పదిలక్షలు వేసినట్లే ప్రేక్షకుల్లో ఒకరిని సెలక్ట్ చేసి ఎకౌంట్ లో డబ్బులు వేస్తామన్నారు.సినిమా పంపిణీ చేసిన మైత్రి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ఉదయ రాజు, సత్తి సత్తిరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం అంకిత్ మీడియాతో మాట్లాడుతూ విశాఖకు చెందిన తాను 12సినిమాల్లో చేసినప్పటికీ ఈ సినిమాతోనే మంచి గుర్తింపు లభించిందన్నారు. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.


## వైసీపీ రాజ్యసభ సభ్యుల జంపింగ్ ముహూర్తం ?

అవకాశాలు కనిపిస్తున్నాయి.. ఆరేడుగురు సభ్యులు రాజీనామా చేస్తారని అంటున్నారు. మోపిదేవి ఇప్పటికే చంద్రబాబుతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. మరికొంత మంది కూడా చర్చలు పూర్తయ్యాయని అంటున్నారు. వారు టీడీపీలో చేరిన తర్వాత రాజీనామా లు చేస్తారని.. ఉపఎన్నికలు వస్తే.. వారికి కాకుండా ఇతరులకు చాన్స్ ఇస్తారు. రాజ్యసభ సభ్యునిగా ఉండటం ఇష్టం లేని కొంత మంది అదే పని చేయబోతున్నారు. మరికొంత మందికి రాజ్యసభ సీట్లే ఖరారు చేయనున్నారని అంటున్నారు. అందరూ టీడీపీలోనే కాకుండా బీజేపీలోనూ చేరే అవకాశాలున్నాయని చెబుతున్నారు. మొత్తంగా జగన్ విదేశీ పర్యటనకు వెళ్లిన తర్వాత.. వైసీపీలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి.

## సాయిరెడ్డి ఆశలు ?

అని ఆరోపణలు ఉన్నాయి. వైసీపీలో ఒకనాడు నంబర్ టూ గా ఉన్న విజయసాయిరెడ్డి తరువాత కాలంలో మాత్రం తగ్గినట్లే కనిపించారు. ఇక ఎన్నికల వేళ ఆయన నెల్లూరు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. ఆ తరువాత నుంచి ఆయన ఎక్కువగా ఢిల్లీ హైదరాబాద్ లో ఉంటున్నారు. ఆ మధ్యన ఢిల్లీలో వైసీపీ ధర్నాలో కనిపించారు. ఆయన తాడేపల్లికి రావడం కూడా తగ్గించారు అన్న ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో ఒక వార్త అయితే జాతీయ స్థాయిలో చక్కర్లు కొడుతోంది. విజయసాయిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల పట్ల విరక్తిని పెంచుకున్నారు అన్నదే ఆ వార్త. ఆయన రాజ్ భవన్ లోకి వెళ్లాలని అనుకుంటున్నారు అని టాక్. విజయసాయిరెడ్డి అందుకే కేంద్ర పెద్దలతో బాగా టచ్ లోకి వస్తున్నారు అని అంటున్నారు. ఆ మధ్యన వరసగా రెండు సార్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షాని ఆయన కలవడం వెనక కూడా ఇలాంటి విషయాలే ఉన్నాయని అంటున్నారు. ఏపీలో వైసీపీ ఎటూ ఓటమి పాలు అయింది. అయిదేళ్ల తరువాత ఎవరి రాజకీయ జాతకం ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. దాంతో పాటుగా విజయసాయిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు స్వస్తి చెప్పి తనదైన కొత్త జీవితం గడపాలని అనుకుంటున్నారుట. నిజానికి చూస్తే విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీ కాలం ఇంకా నాలుగేళ్లు పైగా ఉంది. ఆయన 2022లో రెండోమారు ఎన్నిక అయ్యారు. ఆయనకు గవర్నర్ పదవి ఇస్తే ఏపీలో ఖాళీ అయ్యే ఆ సీటుని బీజేపీ నుంచి కీలక నేత ఒకరిని ఇప్పించుకోవచ్చు అన్నది కమలనాథుల ఆలోచనగానూ ఉందిట. దాంతో విజయసాయిరెడ్డి కూడా తనకు ఏదో ఒక రాష్ట్రానికి గవర్నర్ పదవి ఇస్తే బాగానే ఉంటుందని భావిస్తున్నారుట. ఆయన వైసీపీకి సంబంధించి పార్లమెంటరీ పార్టీ నాయకుడి పదవి నుంచి కూడా తప్పించబడ్డారు. ఆయన రాజ్యసభలో వైసీపీ ఫ్లోర్ లీడర్ గానే ఉంటున్నారు. దాంతో విజయసాయిరెడ్డి ఎవరినీ నొప్పించకుండా తన దారిలో తాను వెళ్ళాలని చూస్తున్నారు అని అంటున్నారు. మరి ఈ పుకార్లు కనుక నిజం అయితే విజయసాయిరెడ్డి అత్యంత కీలకమైన పదవి అయిన గవర్నర్ అవుతారు అని అంటున్నారు. వైసీపీ అధినాయకత్వానికి దూరంగానే కాదు టోటల్ రాజకీయాలకే దూరంగా ఉంటూ గవర్నర్ గా తన రాజకీయ చరమాంకాన్ని గడిపేయాలని ఆయన చూస్తున్నారు అని అంటున్నారు. మరి అదే వాస్తవం అనుకుంటే విజయసాయిరెడ్డి వంటి నేత లేకుండా వైసీపీని ఊహించడం బహు కష్టం అనే అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## మరో జిమ్మిక్కు!


కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రస్తుతం ఉన్న నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పిఎస్) స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్)ను తెస్తూ నరేంద్ర మోడీ కేబినెట్ శనివారం తీసుకున్న నిర్ణయం మరో ఎన్నికల జిమ్మిక్కు. ఈ ఏడాదిలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎర. హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడగా మహారాష్ట్ర ఎన్నికలూ ఇప్పుడే ఉన్నాయి. ఈ సంవత్సరంలోనే ఢిల్లీ, జార?ండ్ ఎన్నికలు కూడా. రెండు దశాబ్దాల నుంచి ఎన్‌పిఎస్‌కు నిరసగా ఉద్యోగులు ఆందోళనలు చేస్తుండగా, పదేళ్లుగా కేంద్రంలో తామే అధికారం వెలగబెడుతూ, హఠాత్తుగా పెన్షన్ అంశం మోడీ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చిందంటేనే తెర మాటు రహస్యమేంటో తెలుస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పట్ల ఉద్యోగుల్లో వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో వారిని ఎలాగైనా జో కొట్టేందుకు పన్నిన పన్నాగంగా అర్థమైపోతుంది. ఇంత డ్రామాకూ ఒడిగట్టి మోడీ సర్కారు ఉద్యోగులకు కొత్తగా ఒరగబెట్టిందేమీ లేదు. ఎన్‌పిఎస్‌లో ఉద్యోగులు తప్పనిసరిగా తమ కంట్రిబ్యూషన్ చెల్లించాలి. చందా లేకుండా పాత పెన్షన్ స్కీం (ఒపిఎస్) ఉద్యోగుల ప్రధాన డిమాండ్. ఆ మౌలిక అంశాన్ని అంటుకోలేదు మోడీ సంకీర్ణ ప్రభుత్వం. అందుకే యుపిఎస్ పట్ల ఉద్యోగుల నిరసనలు ఎగసిపడుతున్నాయి. ఏకీకృత పెన్షన్ అంటున్నా ఎక్కడా ఏకీకృతం కనిపించదు. పాతిక సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు మాత్రమే బేసిక్‌లో 50 శాతం పెన్షన్ వస్తుంది. మిగిలిన వారికి సర్వీస్ బట్టి పెన్షన్ ఖరారు చేస్తారు. పెన్షన్ పొందాలంటే ఉద్యోగికి కనీసం పదేళ్ల సర్వీస్ నిండి ఉండాలి. కనీస పెన్షన్ రూ.10 వేలే. బేసిక్‌లో యాభై శాతం పెన్షన్‌కు 20 ఏళ్ల సర్వీస్ ఉంటే సరిపోతుంది. కానీ 25 ఏళ్లు నిండాలన్నారు. ఈ నిబంధనలు ఉద్యోగులకు పెన్షన్ గ్యారంటీ ఇచ్చేవేమీ కాదు. ఇదేనా ఉద్యోగులకు కల్పించే ఆర్థిక భద్రత? వారి గౌరవాన్ని పెంచే పద్ధతి? ఎన్‌పిఎస్‌లో ఉన్న 23 లక్షల మంది యుపిఎస్‌లోకి మారితే గొప్ప ప్రయోజనం అంటోంది మోడీ సర్కారు. రాష్ట్రాలూ కలిస్తే 90 లక్షల మందికి మేలు జరుగుతోందంటోంది. ఇదంతా తాము తీసుకొచ్చే యుపిఎస్ స్కీంకు ప్రమోషన్ వర్క్. ఉద్యోగులను మభ్యపెట్టే ఎత్తుగడ. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) అనేది నాటి వాజ్‌పేయి సర్కారు హయాంలో పురుడు పోసుకొని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో అమల్లోకొచ్చింది. సైనిక రంగ ఉద్యోగులు మినహా 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన వారిని కేంద్రం ఎన్‌పిస్‌లోకి చేర్చింది. అప్పటి నుంచి ఉద్యోగులు ఒపిఎస్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మధ్యనే రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఒపిఎస్‌కు వెళ్లాయి. దాంతో కేంద్రంతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలు రాజకీయంగా ఇబ్బందుల్లో పడ్డాయి. కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాథన్ నేతృత్వంలో గతేడాది మోడీ సర్కారు కమిటీ వేయగా, అది యుపిఎస్‌ను సిఫారసు చేసింది. ఆ నివేదికకు మోడీ సర్కారు పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామన్న వైసిపి ప్రభుత్వం మాట తప్పి జిపిఎస్ పేరిట విన్యాసాలు చేసింది. అందుకే మొన్నటి ఎన్నికల్లో సిపిఎస్ రద్దు ప్రధాన ఎజెండాగా ముందుకొచ్చింది. టిడిపి ప్రభుత్వం సైతం సిపిఎస్ రద్దు అనకుండా ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన పెన్షన్ స్కీం తెస్తామంది. కేంద్రం ప్రతిపాదించిన యుపిఎస్‌పై టిడిపి కూటమి ప్రభుత్వం మౌనం దాల్చింది. ఇదీ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో, పాలనలో జీవితాంతం సేవ చేసే ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి. సిపిఎస్, రిక్రూట్‌మెంట్ నిలిపివేత, కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ అనేవి ప్రపంచబ్యాంక్ ఆదేశిత, నయా ఉదారవాద విధానాలు. వాటి అడుగు జాడల్లో నడిచే ప్రభుత్వాలకు ఆ విధానాలే శిలా శాసనాలు. ఉద్యోగులకు పెన్షన్ అనేది భిక్ష కాదు, హక్కు. ఈ తత్వాన్ని పాలకులు అంగీకరించి తీరాలి. ప్రభుత్వాల మెడలు వంచేందుకు ఉద్యోగులు సమైక్యంగా ఉద్యమించాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఆగని విద్యుత్ బాదుడు–మారని విధానాలు

**ఆగస్టు 28వ తేదీన హైదరాబాద్, బషీర్‌బాగ్‌లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యమకారులపై పాశవికంగా కాల్పులు జరిపి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను బలికొన్నది. ఆ ఉద్యమ ఫలితంగా కొద్ది సంవత్సరాల పాటు ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల జోలికి వెళ్లలేదు. ప్రపంచ బ్యాంకు సంస్కరణల వేగం తాత్కాలికంగా తగ్గింది. ఈ**



24 ఏళ్ల కాలంలో కేంద్రం, రాష్ట్రంలోని వివిధ పార్టీల ప్రభుత్వాలు చాప కింద నీరు లాగా విద్యుత్ రంగంలో ప్రమాదకర విధానాలను అమలు చేశాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు చౌకైన, నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్తు అందుతుందని పాలకులు నమ్మబలికారు. కానీ ఈ కాలంలో విద్యుత్ భారాలు మరింత పెరిగాయి. ప్రమాదాలు ఆగలేదు. కోతలు పూర్తిగా తొలగలేదు. వ్యవసాయ విద్యుత్ ఒడిదుడుకులతోనే సాగుతోంది. మొత్తంగా పాలకుల మాటలు అబద్ధాలు అని రుజువయ్యాయి. సంస్కరణలు విఫల మయ్యాయి. ప్రజలకు కష్టాలు తప్పలేదు. విద్యుత్ కార్పొరేట్ల చేతిలో బందీగా మారింది. ఈ పది సంవత్సరాల్లో కేంద్రంలో బిజెపి విద్యుత్ రంగంలో దోపిడీని తీవ్రతరం చేసింది. కేంద్ర విద్యుత్ రంగం చట్టానికి సవరణలు చేయడానికి శత విధాల ప్రయత్నించింది. చట్ట రూపం దాల్చకపోయినా దొడ్డి దారిన ఆ దుష్ట విధానాలను అమలు చేసింది. విద్యుత్ రంగం మొత్తాన్ని అదానీ, టాటా వంటి బడా కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. విద్యుత్ బాదుడు లేకుండా చేస్తామని, ప్రైవేట్ కంపెనీల దోపిడీ అరికడతామని వైసిపి 2019లో అధికారంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ షరతులకు లొంగి వైసిపి ఐదేళ్లలో దొడ్డిదారిన ప్రజల కళ్ళుగప్పి ముక్కలు ముక్కలుగా 32 వేల కోట్ల రూపాయల భారం మోపింది. చార్జీల పెంపు, స్లాబుల మార్పిడి, విద్యుత్ సుంకం, స్థిర చార్జీలు, కస్టమర్ చార్జీలు, అదనపు లోడు డిపాజిట్లు ఇలా పలు రూపాలలో దండుకున్నది. టిడిపి ప్రభుత్వం తెచ్చిన ట్రూ అప్, సర్దుబాటు చార్జీల విధానాన్ని వైసిపి పూర్తి స్థాయిలో అమలు చేసింది. ఏనాడో వాడిన కరెంటుకు, లోటు సాకుతో వైసిపి పాలనలో మూడు రకాల సర్దుబాటు చార్జీలను రూ. 9863 కోట్ల అదనంగా వసూలు చేయడం దుర్మార్గం. ఆ పాలనా కాలానికి సంబంధించి మరో 17,137 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీలు మోపటానికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలే ఎక్కువయ్యాయి. ప్రతి నెల ఈ వసూళ్లు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అగ్నికి ఆజ్యం పోశాయి. సంస్కరణలలో భాగంగా వచ్చిన ఈ సర్దుబాటు చార్జీల విధానమే ప్రమాదకరం. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పులతో సోలార్, విండ్, జల ఇతర రకాల విద్యుత్ చౌకగా మారింది. ఈ పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు తగ్గాలి. కానీ భారాలు పెరగటం పాలకుల దోపిడీకి తార్కాణం. కార్పొరేట్ల దోపిడీ, ప్రైవేటీకరణ, అవినీతి, పాలకుల అసమర్థ, అపసవ్య విధానాలే ఈ భారాలకు కారణం. విద్యుత్ ఉత్పత్తి మొత్తం ప్రైవేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోతున్నది. ఈ సంస్థలతో ప్రభుత్వాలు అధిక రేట్లకు దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకొని ప్రజలపై రుద్దుతున్నాయి. బొగ్గు గనులు, విదేశీ బొగ్గు సరఫరా, పోర్టులు, రవాణా, ఇంధనం అన్నీ అదానీ, బడా కంపెనీల పరమై విద్యుత్ వ్యయం పెంచుతున్నాయి. అత్యవసర విద్యుత్ కొనుగోలులో భారీ ఎత్తున అవినీతి చోటు చేసుకుంటున్నది. ట్రాన్స్‌ఫార్మర్లు, మెటీరియల్, అన్ని రకాల కాంట్రాక్టులలో పాలకులు బడా సంస్థలతో కలిసి వేలాది కోట్లు దోచుకుంటున్నారు. బడా సంస్థల నుండి విద్యుత్తును కొనుగోలు చేయడానికి, ప్రభుత్వ విద్యుత్ థర్మల్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసి వాటిని దెబ్బ తీస్తున్నారు. పాలకులు ఇంకా ఎన్నో పాపాలకు పాల్పడ్డారు. విద్యుత్ భారాలతో మన జేబులు ఖాళీ చేస్తున్నారు. కార్పొరేట్ల ఖజానా నింపుతున్నారు. తక్షణ ప్రమాదమే కాదు. భవిష్యత్తును కార్పొరేట్ల చక్రబంధంలో ఇరికిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ పేరుతో 7 మెగావాట్ల సోలార్ విద్యుత్ 25 సంవత్సరాలు పాటు సరఫరా చేసే ఒప్పందాన్ని అదానీ కంపెనీతో చేసుకున్నది. యూనిట్ రూ. 2.49 పైసలకు రాజస్థాన్ నుండి విద్యుత్ సరఫరా చేస్తారు. 25 సంవత్సరాలలో ట్రాన్స్‌మిషన్ చార్జీల పేరుతో లక్ష కోట్ల రూపాయలకు పైగా భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. బిజెపి, వైసిపి ప్రభుత్వాలు కుమ్మక్కై ఈ ఒప్పందం చేశాయి. విద్యుత్ పంపిణీ సంస్థలకు సబ్సిడీ బకాయిలను (రూ. 12,681 కోట్లు) ప్రభుత్వం చెల్లించ లేదు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు విద్యుత్ వాడుకొని రూ. 15,157 కోట్ల బిల్లులు బకాయిలు చెల్లించలేదు. విద్యుత్ సంస్థలను అడ్డంపెట్టి వైసిపి ప్రభుత్వం అప్పులు తెచ్చి ఇతర అవసరాలకు వినియోగించుకున్నది. విద్యుత్ సంస్థలను రూ. 1,12,422 కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు. ఆ వడ్డీ భారం ప్రజలపైనే వేస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటీకరించారు. భవిష్యత్తులో పంపిణీ, సరఫరాను కూడా ప్రైవేట్ సంస్థలకు కట్ట పెట్టాలని కేంద్రం ఒత్తిడి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోతున్నాయి. దేశంలోని ప్రతి ఇంటికి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అప్పుల కోసం కేంద్రం షరతులకు వైసిపి లొంగిపోయింది. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడానికి అంగీకరించి, పలు ప్రాంతాల్లో మీటర్లు బిగించారు. ఇదే కాకుండా ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్ పెట్టడానికి అదానీ కంపెనీతో ఒప్పందాలు చేసుకున్నారు. వ్యవసాయ ఉచిత విద్యుత్‌కు క్రమంగా ఎసరు పెట్టటానికే ఈ మీటర్లు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరతో ప్రతి ఇంటిలో ముందే బిల్లు చెల్లించి విద్యుత్ బ్యాలెన్స్ వేయించుకోవాలి. బ్యాలెన్స్ అయిపోగానే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. గంట గంటకు రీడింగ్ చూపిస్తుంది. అధిక విద్యుత్ వినియోగించే రాత్రి సమయాలలో యూనిట్‌కు అధిక చార్జీలు వసూలు చేస్తారు. విద్యుత్ మీటర్‌కు అయ్యే ఖర్చు (10 నుండి 15 వేల రూపాయలు) వినియోగదారులే భరించాలి. దీనిని 93 నెలల పాటు వాయిదాల పద్ధతిలో వసూలు చేస్తారు. మీటర్ల కొనుగోలు ఒప్పందాలతో ప్రజల్ని పీల్చి పిప్పి చేసి అదానీ కంపెనీ వేలాది కోట్ల రూపాయలు దండుకుంటున్నది. హరిత విద్యుత్ పేరుతో బడా కంపెనీలకు వేల ఎకరాల భూములు కట్టబెడుతున్నారు. ఇది మరో రకమైన దోపిడి. అనేక కారణాలతో పాటు విద్యుత్ బాదుడు, పన్నుల భారాలతో విసిగి ప్రజలు ఆగ్రహంతో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. విద్యుత్ బాదుడు ఆపుతామని కూటమి హామీ ఇచ్చినా నేటికీ ఆగలేదు. కనీసం సర్దుబాటు చార్జీలు కూడా రద్దు చేయలేదు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఒప్పందం రద్దు కాలేదు. పై పెచ్చు అదానీ కంపెనీ మీటర్లు తాజాగా విద్యుత్ కార్యాలయాలకు చేరుకున్నాయి. ఇంటింటికి మీటర్లు బిగించడానికి అదానీ సిబ్బంది సిద్ధమవుతున్నారు. టిడిపి ప్రతిపక్షంలో ఉండగా మీటర్లను వ్యతిరేకించింది. హైకోర్టులో ఆ పార్టీ నేత కేసు కూడా వేశారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడితే బద్దలు కొట్టాలని ఆ నేతలు పిలుపునిచ్చారు. నేడు మాట మార్చారు. వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ ప్యానెళ్లు బిగిస్తామని చంద్రబాబు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సర్దుబాటు చార్జీల విషయం అడిగితే, నేను రద్దు చేస్తానని చెప్పానా? అని ఎదురు ప్రశ్నిస్తున్నారు. అదానీ కంపెనీతో చేసుకున్న సోలార్ ఒప్పందం రద్దు పైన నోరు మెదపడం లేదు. కేంద్రంలో కార్పొరేట్లకు దాసోహం అంటున్న బిజెపి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో కూడా భాగస్వామి అయ్యింది. నేను మారిన చంద్రబాబుని అని చెప్పుకుంటూ, మరోవైపు గతంలో తాను ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలు దేశానికి ఆదర్శమని ఇప్పుడు కూడా గొప్పలు చెప్పుకోవడం ఏమిటి? మారింది ఎక్కడా? అవే విధానాలను టిడిపి, బిజెపితో కలిసి అమలు చేయటం వాగ్దాన భంగమే కాదు, ప్రజా ద్రోహం అవుతుంది. టిడిపి కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విద్యుత్ శ్వేతపత్రంలో వైసిపి ప్రభుత్వ దోపిడీ, భారాలు వివరంగా చెప్పారు. కాని కూటమి ప్రభుతం వీటన్నింటిని కొనసాగించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ వైసిపి పాలనలో విద్యుత్ రంగంలో విచ్చలవిడి అవినీతికి పాల్పడిందని%ౡ%జగన్, వైసిపి బినామీ సంస్థ అని%ౡ% టిడిపి నేతలు పదే పదే చెప్పారు. ఆ సంస్థతో చేసుకున్న ఒప్పందాలను, భూముల కేటాయింపులను టిడిపి సర్కారు కొనసాగించడం శోచనీయం. ఎన్నికలలో ఈ షిరిడీ సాయి కంపెనీ నుంచి టిడిపి పార్టీ రూ. 40 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో (2024 జనవరి) పొందడం సిగ్గుచేటు. టిడిపి కూటమి ప్రభుత్వం 25 ఏళ్ల సంస్కరణల వైఫల్యాల అనుభవాన్ని గమనించి తమ విధానాలు మార్చుకోవాలి. విద్యుత్ భారాలు తగ్గించాలి. కార్పొరేట్ల దోపిడీ అరికట్టాలి. సర్దుబాటు చార్జీలను తక్షణమే రద్దు చేయాలి. స్మార్ట్ మీటర్లు ఆపాలి. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు తొలగించాలి.



## రోడ్డుప్రమాదాలపై పిఆర్‌కాలేజీ విద్యార్థులకు అవగాహనకార్యక్రమం

**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ ఎస్డీపివో రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో కాకినాడ పీఆర్ జూనియర్ లేజీ నందు విదార్థిని, విద్యార్థులకు ట్రాఫిక్ -1 ఇన్స్పెక్టర్ ఎన్ .రమేష్ మరియు ట్రాఫిక్-1%ౚ%2 ఎస్సైలు వారి సిబ్బంది నిర్వహించిన రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా రోడ్ యాక్సిడెంట్లను నిర్మూలించాలనే ఉద్దేశంతో టూ వీలర్స్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, త్రాగి మితిమీరిన వేగంతో వవాహనాలు నడపడం వలన కలిగే నష్టాల గురించి,ద్విచక్ర వాహనాలకు అమర్చబడిన మోడీఫైడ్ సైలెన్సర్ల వల్ల వచ్చు శబ్దకాలుష్యం వల్ల ప్రజలకు కలుగు ఇబ్బందులను గురించి,బైక్స్ పై స్టంట్లు చేయడం వలన కలిగే ప్రమాదాలు గురించి,ద్విచక్ర వాహనాలపై ఇద్దరి కన్నా ఎక్కువమంది ప్రయాణించ రాదనే విషయాల గురించి వారికీ తెలియపరచి వారిలో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో వారికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఫుడ్ టెక్నాలజీలో జేఎన్టీయూకే ఎంవోయూ

**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో బుధవారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జెఎన్టియుకె యూనివర్శిటీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ మరియు అమెరికాలోని పాత్ ఫౌండేషన్ల మధ్య ఎంఓయు జరిగింది. జెఎన్టిటియుకె నుండి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ. కెవి.రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్, స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా. ఎం. రమేష్లు విచ్చేయగా పాత్ ఫౌండేషన్ సౌత్ ఏషియా డైరెక్టర్ నీరజ్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్ యుకె మరియు పాత్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రజలకు అందించే బియ్యం మరియు నిత్యావసర సరుకులు సరఫరా కాక ముందు పాత్ ఫౌండేషన్ సహకారంతో జెఎన్ యుకె ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీలో స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా. ఎం. రమేష్ అధ్యక్షతన నాణ్యతా పరీక్షలు చేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా యూనివర్శిటీలోని ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీకి ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ ఒప్పందంపై స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా. ఎం. రమేష్ మరియు పాత్ ఫౌండేషన్ సౌత్ ఏషియా డైరెక్టర్ నీరజ్ జైన్, ఆంధ్రప్రదేశ్ పాత్ ఫౌండేషన్



హెడ్ డా. సమీరాలు సంతకాలు చేసి ఎంఓయులు మార్చుకున్నారు. జెఎన్టియుకెలోని స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీని ఆంధ్రప్రదేశ్ పాత్ ఫౌండేషన్ హెడ్ డా. సమీరా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీని యూనివర్శిటీలో ఏర్పాటుచేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాధ్, ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా. ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డ తాడి ఆరుద్ర వర్థంతి



**రాజోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజోలు మల్కిపురం గ్రామానికి చెందిన దళిత ఉద్యమనేత మల్కిపురం ఎఫ్ ఎల్ సి సొసైటీ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ తాడి ఆరుద్ర వర్ధంతి కార్యక్రమము మల్కిపురం పూలే అంబేద్కర్ భవనం నందు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది.అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.దళితులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎవరికి ఇబ్బంది వచ్చినా తాను ముందుండేవారిని ఎస్సీలందరినీ ఏకతాటిపై నడిపించిన నాయకుడు ఆరుద్ర అని పూలే అంబేద్కర్ భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందించారని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింత రాజబాబు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గెడ్డం తులసి భాస్కరరావు,తోటీ రాజేష్, నల్లి శివకుమార్,దేవ దయానంద్,నల్లి బాలకృష్ణ,జిల్లెల్ల ఉదయ్ కిరణ్,తాడి వాల్మీకి, కలగత బుల్లియా, పేయ్యల చిట్టిబాబు,ఓగురి హనుమంతు,రాజేష్,తాడి శ్రీను,గుర్రం చంద్రమోహన్ ఈద మనోజ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా... పంచాయితీ పాలనా ఇలాగేనా



చాగల్లు ఎస్సీ కాలనీలో పేరుకుపోయిన చెత్త

**వైకాపా నాయకుడి సినిమా హాలు, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద పనులు.. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తపై దృష్టి పెట్ట లేరా?**

**చాగల్లు, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా చాగల్లు పంచాయితీ అధికారుల అలసత్వమో...పాలకుల నిర్లక్ష్యమో తెలియదు గానీ... సామాన్య ప్రజలకు మాత్రం కష్టాలు తప్పట్లేదు అనటానికి నిదర్శనంగా తయారయ్యారు చాగల్లు పంచాయితీ అధికారులు... వివరాల్లోకి వెళ్తే... మండల కేంద్రం చాగల్లు పంచాయితీ శివారు ప్రాంతంలోని ఎస్సీ కాలనీల్లో ఎన్నో రోజులుగా చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్గంధం మధ్య స్థానికులు విద్యార్థులు ముక్కు మూసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఇదంతా చూసి చూడనట్లు వ్యవహిస్తున్న పంచాయితీ అధికారులు మాత్రం చాగల్లు వైకాపా నాయకుడి సినిమా హాలు, షాపింగ్ కాంప్లెక్స్ చుట్టూ పంచాయితీ అధికారులు పనులు చేయటంతో స్థానికులు ముక్కున వేలు వేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అధికారులు ఇంకా వైకాపా నాయకులకు భజనలు చేయటంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. దీనిపై ఉన్నత అధికారులతో పాటు స్థానిక నాయకులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



వైకాపా నాయకుడి సినిమా హాలు వద్ద పనులు చేస్తున్న పంచాయితీ సిబ్బంది

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
గురువారం/ ఆగస్టు/29/2024
www.viswamvoice.com




# నేడు కస్తూర్బా గాంధీ కళాశాల భవనం ప్రారంభం

## ఏర్పాట్లను పరిశీలించిన తెలుగు దేశం నేత పర్వత సురేష్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి), జూనియర్ కళాశాల, వసతి గృహాల సముదాయం ఆవరణలో నూతనంగా నిర్మించిన కళాశాల భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం అయ్యింది. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వ శిక్షా అభియాన్ పథకంలో రూ. 1,03,000,00 నిధులతో గ్రౌండ్, మొదటి అంతస్థులో 8 గదులు, 8 స్నానపు గదులు, మరో 8 మరుగుదొడ్లు, వరండా సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని 6 నుంచి 12 తరగతుల విద్యార్థినిల ప్రయోజనార్ధం ఉపయోగించ నున్నారు. ఎన్నో ఏళ్ళుగా నిర్మాణం కొనసాగుతూ బాలారిష్టాలను ఎదుర్కొంటూ, కాంట్రాక్టర్ల చేతులు మారుతూ వచ్చి ఎట్టకేలకు భవనం నిర్మాణం సమగ్రంగా పూర్తి అయ్యింది. ఇటీవల ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రారంభం జరుగు తుందని అనుకున్నప్పటికీ అప్పుడు సాధ్యం కాలేదు. గురువారం సాయంత్రం 4 గంటలకు ఈ నూతన కళాశాల భవనాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించడానికి ముహూర్తం ఖరారు అయ్యింది. ఈ నేపథ్యంలో భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, అలంకరించారు. ఈ నేపథ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఇదే నియోజకవర్గం శంఖవరం నకు చెందిన, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ బుధవారం పరిశీలించారు. తొలుత విద్యార్థినిలకు అందిస్తున్న ఆహార పదార్ధాలు, తాగు నీటి నాణ్యతలను పరిశీలించి, విద్యార్థినిలకు భోజన పట్టిక ప్రకారం ఏ మేరకు ఆహార పదార్ధాలు అందుతున్నాయి, వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయని పర్వత సురేష్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం కెజిబివి ఆవరణలో నూతనంగా నిర్మించిన కళాశాల భవనాన్ని ప్రిన్సిపాల్ బీరా బాలామణి కుమారితో కలిసి పర్వత సురేష్ పరిశీలించారు. భవన ప్రారంభం ఏర్పాట్ల గురించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ఈ భవనాన్ని కెజిబివి విద్యార్థినిలకు ఎంతో సౌకర్యంగా, విద్యా భోదనకు అనుకూలంగా ఉండేలా తరగతి గదులను చాలా విశాలంగా నిర్మించారని, వీటిని సద్వినియోగం చేసుకుని మంచి ప్రతిభావంతులుగా ఎదగాలని సురేష్ ఆకాంక్షించారు. ఈ నెల 29 న గురువారం సాయంత్రం 4 గంటలకు ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిస్తారని పర్వత సురేష్ వెల్లడించారు. కాగా ఈ భవనం ప్రారంభోత్సవ ఏర్పాట్లను శంఖవరం మండలం విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ కూడా పరిశీలించారు.

## వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెంనాయుడుతో
# భేటీ అయిన ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బుధవారం నాడు అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ, కోఆపరేషన్, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ అండ్ ఫిషరీస్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కలిసి రాజానగరం నియోజకవర్గంలో గల పలు సమస్యలపై చర్చించి సంబంధిత పనుల గురించి వినతి పత్రం అందజేశారు.

ఈ చర్చల్లో భాగంగా రాజానగరం నియోజకవర్గంలో రైతులు పండించిన పంటను స్టోరేజ్ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీ అందుబాటులో లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కావున రాజానగరం నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు వారి పంటను నిల్వ చేసుకునే వెసులుబాటు కలుగుతుందని తెలియజేశారు. అలాగే ఇటీవల వరదలు, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం, కూలిన ఇళ్లకు నష్టపరిహారం ఇప్పించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మంత్రి అచ్చెంన్నాయుడును కోరారు. రోడ్లు, వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. గోదావరి గట్టు రివిట్మెంట్ తో పటిష్టం చేయడం, తొర్రిగడ్డ పంపింగ్ స్కీం టెండర్ సెకండ్ కాల్ కోసం, కాటవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణం, ములకల్లంక, మిర్తిపాడు వంతెనల నిర్మాణం, సూరంపాలెం రిజర్వాయర్, సీతానగరం రోడ్డు నిర్మాణాలకు నిధులను మంజూరు చేయాలని, పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని మంత్రిని కోరారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి చైర్మన్ తనకాల నాగేశ్వర రావు, అడపా వీరబాబు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రితో
# ఎమ్మెల్యే బత్తుల భేటీ



**సీతానగరం వాయిస్ న్యూస్ :** అమరావతి సచివాలయంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ ను కలిసి రాజానగరం నియోజకవర్గంలో గల పలు సమస్యలపై చర్చించారు. ఈ చర్చలో ముఖ్యంగా మన రాష్ట్రంలో నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలపై, బీమా పథకం అమలు చేసే విధానం, నిర్మాణ కార్మికులకు బీమా ప్రీమియంలను చెల్లించడంలో మునుపటి ప్రభుత్వం విఫలమైందని, కార్మిక సంక్షేమ బోర్డులో 19 లక్షలకు పైగా కార్మికులు నమోదు చేసుకోగా, 50,000 కంటే ఎక్కువ క్లెయిమ్లు పెండింగ్లో ఉన్నాయని, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల సుమారు 5 లక్షల మంది కార్మికులు సంక్షేమ ప్రయోజనాలను కోల్పోయారని పేర్కొన్నారు. పైన పేర్కొన్న సమస్యల దృష్ట్యా, మన రాష్ట్ర నిర్మాణ కార్మికుల పరిస్థితిని మెరుగుపరచడానికి నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సమర్థవంతంగా నిర్వహించబడేలా మరియు కార్మికుల అవసరాలను తీర్చగల సామర్థ్యాన్ని కలిగి ఉండేలా పునరుద్ధరించాలని నిర్మాణ కార్మికులందరికీ సమగ్ర బీమా పథకాన్ని అమలు చేసి ప్రీమియంలు సకాలంలో చెల్లించబడితే కార్మికులందరూ లబ్ధిపొందుతారని తెలియజేసారు. అలాగే పెండింగ్లో ఉన్న అన్ని క్లెయిమ్లను పరిష్కరించి భవిష్యత్ క్లెయిమ్లను సమర్థవంతంగా మరియు న్యాయంగా నిర్వ హించడానికి బోర్డు సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. బోర్డు తన ఆదేశాన్ని నెరవేర్చడానికి అవసరమైన వనరులను కలిగి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డుకు చెల్లించాల్సిన 2,000 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతూ వినతి పత్రం అందజేసారు.

## ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టులో
# రివ్యూ పిటిషన్ దాఖలు

**సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన చంద్రబాబు.. ఒక్క నిరోధ్యోగికి ఒక్క రూపాయి ఇవ్వలేదు**
**పోలవరం అవకతవకలపై దర్యాప్తు చేయాలి.. మోడీ చేసిన రూ.25 లక్షల కోట్ల బకాయిల రద్దులో భారీ స్కాం**
**ఆర్బీఐ దీన్ని బయటపెట్టాలి.. సామాన్యుడి ముక్కుపిండి బాకీ వసూలు చేస్తున్న బ్యాంకులు**
**కార్పొరేట్లు,బడాబాబులకు రూ.లక్షల కోట్ల రుణాలు రద్దు.. ఆర్టికల్ 341 సవరిస్తేకాని ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదు**
**మిడియా సమావేశంలో మాజీ ఎంపీ హర్ష కుమార్ విమర్శ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక రాజీవ్ గాంధీ కళాశాలలో అమలాపురం మాజీ పార్లమెంటు సభ్యుడు హర్షకుమార్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా పాలన సాగించి 2 నెలలు గడిచాయి, మొదటి నెల, రెండవ నెల పింఛన్లు సమయానికి ఇచ్చేసారు గాని ఎన్నికల హామీలో ప్రచారం చేయబడిన సూపర్ 6 పథకాలు అమలు చేయడం లో విఫలం అయ్యాడు,అలాగే 2014 లో రుణమాఫీ చేస్తానని అమలు చెయ్యడంలో చంద్రబాబు విఫలం అయ్యారు. చెయ్యగలను అన్న హామీలే ఇవ్వాలి. ఈ విషయంపై చంద్ర బాబుకు రెండవ లేఖ రాశాను, 2024 ఎన్నిక హామీలలో బాగంగా సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన చంద్రబాబు ఒక్క నిరోధ్యోగికి ఒక్క రూపాయి ఇవ్వలేదు, రైతులకు 20 వేలు ఆర్థిక సహాయం, ప్రతి మహిళలకు 1500, ఇస్తాను అని స్కూల్ కి వెళ్ళే ప్రతీ విద్యార్థికి అమ్మకు వందనం కింద 15000, ప్రతీ ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం. సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలులో చంద్రబాబు విఫలమయ్యాడు. జగన్ అన్న విదేశీ విద్య పేరు మార్చారు కానీ అమలు కాలేదు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు హర్షస్తున్నాము. ప్రభుత్వం వచ్చాక పథకాలు పేరు మార్చారు కానీ అమలు కాలేదు. చంద్ర బాబు ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో నెగ్గారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉండాలి, ఎస్సి, ఎస్టీ లోన్స్ అంశంలో జగన్ ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయింది. ఫీజు రీయింబర్స్మెంట్ అంశంలో టిడిపి గతంలో ఆందోళనలు చేసింది. చదువుని అందని ద్రాక్షగా జగన్ మార్చేసారు. ఎంత సేపు అమరావతి, జగన్ పై దృష్టి తప్ప వేరే అంశాలు పై ప్రభుత్వం దృష్టిపెట్టడం లేదు, రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలో 15 శాతం సెంట్రల్ రిజర్వేషన్ ప్రకారం 64 మంది మెరిట్ విద్యార్థులు ఉండవలసింది లేకుండా పోయారు. డబ్బులు ఉన్నవారే చదువుకోవాలా లేనివాళ్ళు చదువుకోకూడదు అన్నదే జగన్ కోరిక, రిజర్వేషన్ విధానాన్ని రాజ్యాంగాన్ని ధిక్కరించి జగన్ ప్రవర్తిస్తే, జగన్ పై చంద్రబాబు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే జగన్ ప్రవేశపెట్టిన విధానాన్నే చంద్రబాబు సమర్థిస్తున్నారు. జగన్ అవినీతి, తప్పుడు పరిపాలన వల్లే చంద్రబాబు గెలిచారు. చంద్రబాబు అదే పంథాలో వెళు తున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు వైయస్ఆర్సీపీ, టిడిపి నీ ఓడించడం ఖాయం,25 వేల కేజీల డ్రగ్స్ అంశం పై సిబిఐ కి లేఖ రాశాను. జగన్ సిఎం చంద్రబాబు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. 25 లక్షల కోట్లు కార్పోరేట్ కంపెనీలకు మాఫీ చేసారు. మాఫీ చేసిన వాళ్ళ పేర్లు ఆర్బిఐ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మాఫీ చేసిన వారి పేర్లు బహిర్గత చెయ్యలేకపోతే సుప్రీం కోర్టులో పిల్ వేస్తాను. ఎస్సి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో సీనియర్ అడ్వకేట్ కౌన్సిల్ తో రివ్యూ పిటిషన్ దాఖలు చేసాను. రివ్యూ పిటిషన్ స్వీకరించిన సుప్రీంకోర్టు డైరీ నెంబర్ 38729 ఆఫ్ 2024 గా నియమించారు. ఆర్టికల్ 341 మార్చడానికి సుప్రీం కోర్టు కు అధికారం ఎవరు ఇచ్చారు. క్రిమి లేయర్ అనేది చాలా ప్రమాదకరం, షెడ్యూల్ కులాలకు అన్ని కులాలకు సమాన హక్కులు కావాలి. పోలవరం 4వ భూకంపం జోన్ లో ఉంది. జగన్లో భభూయిష్టగా మేఘ సంస్థతో నిర్మాణాలు చేపట్టారు. 90 టిఎంసి నీళ్లు అదృశ్యంపై ఇంకా సందిగ్ధం నెలకుంది, దర్యాప్తు సంస్థతో దర్యాప్తు జరిపించాలని ప్రధాని మోదీ కి లేఖ రాశాను అని ఆయన అన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రితో
# ఎమ్మెల్యే బత్తుల భేటీ



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నా నియోజకవర్గం నా ప్రజలు వారి సంక్షేమమే నా లక్ష్యం అంటూ రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు . రాజానగరం నియోజకవర్గ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. రాజానగరంలో మూడు మండలాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. పలు వినతులను ఆయనకు అందించి ప్రజారోగ్యానికి తగిన సహకారం అందించాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ) ఏర్పాటుకు ప్రతిపాదనలను వినతిపత్రం రూపంలో అందించారు. గాదరాడ మరియు శ్రీ కృష్ణపట్నం గ్రామాల్లో కొత్తగా పీహెచ్సీలు మంజూరు చేయాలనీ కోరుతూ వినతిపత్రం అందజేశారు. రాజనగరం పిహెచ్సి, కోరుకొండ పిహెచ్సిలను సిహెచ్సిగా అప్గ్రేడ్ చేయడం ద్వారా ప్రజలకు మరింత వైద్య సేవలు అందించే అవకాశం ఉందని తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. రాజానగరం నియోజకవర్గంలోని పిహెచ్సిలలో మౌలిక సదుపాయాలు, పరికరాలు మరియు సౌకర్యాలను మెరుగుదల కొరకు వినతిపత్రం అందజేశారు. రాజానగరం నియోజకవర్గంలోని పీహెచ్సీలలో సరైన సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కావున త్వరితగతిన సిబ్బంది నియామకాలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం, తమ వద్ద మూడు 108-అంబులెన్స్ సేవలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇవి నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు సరిపోవడం లేదన్నారు. రాజానగరం నియోజకవర్గానికి 6 కొత్త అంబులెన్స్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో 100 పడకల ఏరియా ఆసుపత్రి మంజూరు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీహెచ్సీ ని సీహెచ్సీ గా అప్ గ్రేడ్ చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందజేశారు. పైన పేర్కొన్న సమస్యల దృష్ట్యా సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వినతి పత్రం అందజేసారు.

# వైభవంగా పూజాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్







**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామ శివారు పూజలమ్మ తల్లి వనదేవత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నూతన ఆలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ట మహోత్సవాన్ని అవతార్ శ్రీ వేధానంద సరస్వతీ గురువు గొట్టేముక్కల సూర్య నారాయణ వర్మ చేతుల మీదుగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూమాట్లాడుతూ 200 సంవత్సరాల గా ఉన్న ఈ ఆలయం స్థానంలోనూతనంగా అమ్మవారికి ఆలయం నిర్మించడం శుభపరిణామన్నారు. అదేవిధంగా గొట్టిముక్క సూర్య నారాయణ వర్మ ఈ ఆలయ నిర్మాణం కోసం కృషిచేసి పూర్తి చేసిన ఘనత ఆయనకే చెందుతుందని రెండు ఎకరాల పొలం కూడా అమ్మవారికి అందించడం జరిగిందని ఆయన పూర్వీకుల ద్వారా సంక్రమించిన వైద్యాన్ని అందరికీ అందిస్తూ ఈరోజు గొప్ప పేరు ప్రఖ్యాతలతో పాటు ఉచితంగా అందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు అనేక మూలికలతో అనువంశిక వైద్యం అందిస్తున్న ఆయన అమ్మవారి ఆశీస్సులతో మరి ఎంతో మందికి వైద్య సేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త వర్మ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పుట్టి పెరిగిన ఊరికి రుణం తీర్చుకోవాలన్న ఉద్దేశంతో ఈ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించామని సంతానం లేనివారుఈ అమ్మవారి దర్శనం చేసుకుని సంతానం కోరుకుంటే సంతానం కలుగుతుందని ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర స్వయంగా నేనే జరిపిస్తానని వర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కమ్మిల వెంకటేశ్వరరావు, జీవివి సుబ్బరాజు (నాని రాజు) తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి నియోజకవర్గవిస్తృత

# స్థాయి సమావేశం

**హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్**





**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక పరిణయ ఫంక్షన్ హాల్లో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి ఆడపిల్ల పెళ్ళికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని దీనికి ప్రతి మండలంలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి సెలెక్ట్ చేయడం జరుగుతుందని 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగ కల్పనకు కూడా ఎనిమిది నెలల కాలంలోనే పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని తెలియజేశారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు లకు అభివృద్ధి కార్యక్రమాలకు 300 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కి మూడుసార్లు కలిసి అందించానని వాటిని సాంక్షన్ చేసేందుకు కొద్ది కాలం పడుతుంది అన్నారు. అదేవిధంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక, మెగా డీఎస్సీ వంటి కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుంది అన్నారు. గోకులం షెడ్లు నియోజవర్గానికి ఎక్కువగా తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని దివ్యాంగులకు అక్టోబర్ రెండో తేదీన 5 12 మందికి వారికి కావాల్సిన ఉపకరణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, తోట రవి, పరిమి బాబు, కుంచె రాజా, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వీర రెడ్డి



కాశిబాబు, కన్నబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కందుల చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, యువత అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### మూడు కేసులలో 265 కేజీల

# గంజాయి పట్టివేత

**9 మంది నిందితులు అరెస్ట్.. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 14 లక్షలు**

**వివరాలు వెల్లడించిన చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా**





**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ సబ్ డివిజన్ నందు చింతూరు మరియు మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులలో సుమారు 265 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా విలేకర్ల సమావేశం లో బుదవారం తెలిపారు.వివరాల్లోకి వెళితే మొదటి కేసులో చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ చెక్ పోస్ట్ వద్ద 20 కేజీలు గంజాయిని అక్రమంగా ఒరిస్సా రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం గోదావరిఖనికి అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు అలాగే రెండో కేసు కూడా మోతుగూడెం పోలీస్ స్టేషన్ వద్ద అక్రమంగా కారులో ఒరిస్సా రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం భువనగిరికి తరలిస్తుండగా గుర్తించిన పోలీసులు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కారును స్వాధీనం చేసుకున్నారు అలాగే చింతూరు బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా 30 కేజీల గంజాయిని గుర్తించిన చింతూరు పోలీసులు ఒరిస్సా రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం పాల్వంచ కు తరలిస్తుండగా గంజాయిని గుర్తించి తరలిస్తున్న ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.మొత్తం మూడు కేసులలో 9 మంది నిందితులను అలాగే వారి వద్ద నుండి 265 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు వారి వద్ద నుండి ఒక కారు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పట్టుబడ్డ గంజాయి విలువ 13లక్షల 25వెలు ఉంటుందని ఏ ఎస్పీ తెలిపారు.ఇకనుండి వాహన తనిఖీలు కట్టుదిట్టంగా నిర్వహించి గంజాయి రవాణాను అరికడతము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతూరు సీఐ గజేంద్రకుమార్,చింతూరు ఎస్ఐ శ్రీనివాస్, మోతు గూడెం ఎస్ఐ గోపాలరావు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా జె.కొత్తూరులో 24 లక్షలతో

# ఓవర్ హెడ్ ట్యాంక్‌కు శంకుస్థాపన



**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 28: జగ్గంపేట మండలం జె కొత్తూరు 24 లక్షల రూపాయలతో నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణతో శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తూరులో ఒక మంచినీరు ట్యాంకు ఉండగా అది గ్రామానికి సరిపోకపోవడంతో మళ్లీ 30,000 లీటర్ల సమర్ధ్యం గల రెండవ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చల్లా రామ్మూర్తి, చింతల తాతబ్బాయి, కేశిరెడ్డి శ్రీను, చింతల కన్నారావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి,గ్రామ కూటమి నాయకులు , సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరావు ఎంపీటీసీ మడగల పెద్దకాపు ,వైస్ ప్రెసిడెంట్ సైనం శ్రీను, దంట పెద్దకాపు జేఈ, కాంట్రాక్టర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా

# తెల్లం దుర్గాప్రసాద్



**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ సబ్ డివిజన్ నందు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా తెల్లం దుర్గాప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సిఐడి విభాగం నుండి బదిలీపై చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా వచ్చారు. ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన గజేంద్ర కుమార్ విఆర్ కు వెళ్లారు.

### వెలగతోడులో

# పైడితల్లమ్మ జాతర



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్**
మండపేట మండలం వెలగ తోడు లో మంగళవారం పైడి తల్లమ్మ జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అమ్మ వారిని విశేషం గా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండపేట నియోజక వర్గ జన సేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లిలాకృష్ణ హాజరయ్యారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.లీలా కృష్ణ అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీలా కృష్ణ మాట్లాడుతూ అమ్మ వారి చల్లని దయ కరుణ అందరిపై వుండాలని ఆకాంక్షించారు.

### అతిథి అధ్యాపక పోస్టులకు

# దరఖాస్తుల ఆహ్వానం



**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం అతిధి అధ్యాపక పోస్టులకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్న మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కామర్స్, జువాలజి, హిస్టరీ అతిధి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్య ర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. సంబంధిత విభా గంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ 55 శాతం మార్కులు పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. పీహెచ్.డి, నేషనల్ లెవెల్ ఎలిజిబులిటీ టెస్ట్,స్టేట్ లెవెల్ ఎలిజిబులిటీ టెస్ట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునన్నారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 5 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, సెప్టెంబర్ 6 వ తేదీన ఇంటర్వ్యూ, డెమో క్లాస్ నిర్వహిస్తారన్నారు. వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరు నందు సంప్రదించాలన్నారు.

# ఆడపిల్లల రక్షణే లక్ష్యం

**ప్రతి యువతి పరాశక్తిగా మారాలి**
**విజయవాడ నుండి కొలకత్తా వరకు పాదయాత్ర**



**మండపేట,విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం నుండి కొలకత్తా లోని భద్ర కాళీ అమ్మ వారి ఆలయం వరకు యువకులు పాద యాత్ర చేపట్టారు. ఈ 21 న విజయవాడ లో ఈ యాత్ర ప్రారంభం కాగా బుదవారం ద్వారపూడి చేరింది. అనంతపురానికి చెందిన ప్రదీప్ కుమార్, అన్నవరానికి చెందిన ఆకేటి సురిబాబు, హైదరాబాదుకు చెందిన దొంత రాధాకృష్ణ లు కలిసి విజయవాడ నుండి కలకత్తా వరకు పాదయాత్ర చేపట్టారు. ప్రజలను చైతన్య పరుస్తూన్నారు. ద్వార పూడి లో భారతీయ జనతాపార్టీ మండపేట నియోజకవర్గ కో కన్వీనర్ కంకటాల మురళీకృష్ణ వీరికి స్వాగతం పలికారు .తన మద్దతు తెలిపారు. పాదయాత్రలో ఏ అవసరం వచ్చినా సహకరిస్తానని వారికి తెలియచేసారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూప్రజలను చైతన్య పరుస్తూ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీని కోసం ప్రత్యేక చట్టాలను చేయాలని కోరారు. ఆడపిల్లల రక్షణే లక్ష్యంగా ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ప్రతి యువతి పరాశక్తిగా మారాలనీ విజ్ఞప్తి చేశారు.

### అంతట చవితి

# శ్రీకార సందడి

**వాడ వాడల్లో వినాయక పందిళ్ళు... చవితి ఉత్సవాలకు రాట ముహూర్తం**



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆదిదేవుడు గణపతి పండుగకు సర్వం ముస్తాబు చేశారు. వాడ వాడల్లో గణనాధుని స్వాగతం పలుకుతూ చలువ పందిళ్ళు వేసేందుకు శ్రీకారం చుట్టారు.ఏక్కడ చూసినా బొజ్జ గణపయ్య సందడి కనిపిస్తూ ఉంది.ఈ నేపథ్యంలో మండపేట పట్టణం 4వ వార్డు తరవాణి పేటలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి సెప్టెంబర్ ఏడవ తేదీ నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాట ముహూర్తం నిర్వహించారు. గత ఆరు ఏళ్ళు గా చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, 4వ వార్డు కౌన్సిలర్ గుండు రామ తులసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండు వీర తాతరాజు, బన్నారావూరి వరప్రసాద్, గ్రంధి బుల్లిబాబు, కోడూరి శ్రీనివాస్, పోలమూరి శ్రీను, తెల్లాకుల వేణుగోపాల్, కోడూరి నాగరాజు, ఆరేటి మహేష్, బొల్లంరెడ్డి స్వామి, రంబాల రాంబాబు, రావూరి భాస్కరరావు, కురసా రమణ, గుండు వీర వెంకట సత్యనారాయణ, ఈనాడు జర్నలిస్ట్ జాయన సాయి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### శాస్త్రోతంగా రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ

# రాటా మహోత్సవం

**గణనాథుని ఆశీస్సులతో రాటా మహోత్సవంలో జక్కంపూడి రాజా**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక పుష్కర ఘాట్ వద్ద ప్రతి ఏటా నిర్వహించే వినాయక ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నా మని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.. బుధవారం నాడు రాజమహేంద్రవరం పుష్కరాల రేవు వద్ద గణపతి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా రాజమహేంద్ర వరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ రాట ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి రాజాతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత 13 సంవత్సరాల కాలంగా రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ నందు రాజమండ్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి కావడంతో ఆ రోజు నుండి స్వామివారి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని నవరాత్రి ఉత్సవాలకు ముందుగా ఏర్పాట్లు,ఇతర పనులు చేసేందుకు ఉత్సవ రాట కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టమన్నారు. ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారికి జరగాల్సిన పూజా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించే విధంగా, భక్తులందరినీ ఆకర్షించే విధంగా రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గణనాథుని ఆశీస్సులు కరుణాకటాక్షాలు రాజమహేంద్ర వరం ప్రాంత పరిసరాల ప్రజలందరి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బైర్రాజు ప్రసాద్ రాజు,శ్రీ కన్య రాజు, కొమ్ముల సాయి, కరుణామయుడు శ్రీను,బోసు నీడిగట్ల బాబ్జి,కోడి కోట,అడపా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### తాపేశ్వరం సురుచిలో

# ప్రమాద బీమా మేళా



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మంచి మనస్సుతో మానవతా దృక్పథం తో ఆలోచించి తమ ఉద్యోగులకు పోస్టల్ శాఖ అనుబంధ విభాగం ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వారి గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీలు తమ సొంత డబ్బులతో చేయిస్తున్న సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు అభినందనీయులని రాజమహేంద్రవరం పోస్టల్ సూపరింటెండెంట్ కె. శేషారావు అన్నారు. బుధవారం తాపేశ్వరం సురుచి ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ప్రమాద బీమా పాలసీల ప్రత్యేక క్యాంప్ లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మల్లిబాబు ఎంతో మంది కి ఉపాధి అవకాశాలను ఇవ్వాడమే కాకుండా వారి భవిత కోసం ప్రమాద బీమా పాలసీలు చేయటం చాలా మంచి కార్యక్రమం అని కొనియాడారు. తమ రాజమండ్రి డివిజన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని పేర్కొన్నారు. సురుచి అధినేత పోలిశెట్టి మల్లి బాబు మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్మెంట్ వారి ప్రమాద బీమా పాలసీలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పోస్టల్ శాఖ అంటే నమ్మకానికి మారుపేరని కొనియాడారు. అటువంటి సంస్థ ద్వారా పాలసీలు అందరు తీసుకోవాలని ఆయన కోరారు. పోస్టల్ శాఖ ఏవిధమైన లాభాపేక్ష లేకుండా చేస్తున్న ఈ పాలసీలు చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంస్థ ఉద్యోగులకు పోస్టల్ శాఖ వారి ప్రమాద బీమా చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మండపేట పోస్ట్ మాస్టర్ ఎం వి సుబ్బారెడ్డి, ఐ పిపిబి మేనేజర్ రాజేంద్ర నాయుడు,పోస్టల్ ఉద్యోగులు కె వి నారాయణరావు (బాబీ), కొండపల్లి సూర్య నారాయణ,ఎం డి ఎం షరీఫ్,జి వెంకటరావు, సి హెచ్ దుర్గాదేవి, ఏ శ్రీనివాస్, సురుచి మేనేజర్ శంకర్,పిఆర్వో వర్మ తదితరులు పాల్గొన్నారు. మల్లి బాబును పోస్టల్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. సురుచి ఆధ్వర్యంలో రాజమండ్రి సూపరింటెండెంట్ శేషారావు ని సత్కరించి సురుచి కాజాలు అందజేశారు.

# శ్రీ వజ్రగణపతి ఆలయం రాట మహోత్సవం

## వాకచర్ల కృష్ణ దంపతులచే పూజా కార్యక్రమం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక 23వ వార్డు నందివాడ వారి వీధిలో శ్రీ వజ్ర గణపతి ఆలయం సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరుగనున్న 23 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సూర్యకుమారి దంపతులు శాస్త్రోక్తంగా పూజ నిర్వహించారు. పురోహితులు బోడెం రవికుమార్ శర్మ పూజా కార్యక్రమం జరిగింది.వచ్చే నెల 7వ తేదీ నుంచి గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు.కార్యక్రమంలో పొత్తూరి యతిరాజ్ సంపత్ కుమార్, పేరూరి మహేంద్ర, పేరకం వెంకట సీతారామ్,పొత్తుల వెంకట సత్యనారాయణ, భీమేశ్వరరావు, మిరియాల భాస్కర్,మద్దుల శ్రీనివాస్,చించినాడ తాతాజీ,పెరుమాళ్ళ సత్యనారాయణ, కందం సందీప్, రామకృష్ణ,మారడుగు సుబ్బయ్య, నాగుమిల్లి గుప్తా,కంకటాల రాము, పెరుమాళ్ళ గోపాల్,అనిల్,జ్యోతి రామ్,పొత్తూరి రేణుక, పేరకం అనంతలక్ష్మి,వాణి,గంగ,రేఖ, వెంకటలక్ష్మి, తులసి, విజయలక్ష్మి,రాధ, రాజక్క, నంబూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ముఖ్యం

## మట్టి గణపతి విగ్రహాలే ఏర్పాటు చేద్దాం...ప్లాస్టఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ముఖ్యమని మట్టి గణపతి విగ్రహాలే ఏర్పాటు చేద్దామని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ తెలిపారు. ప్లాస్టఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దనీ పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా మట్టిగణపతి ప్రతిమలు ఏర్పాటు చేయాలన్నారు. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాల్లో ఉండే శక్తి మట్టివిగ్రహాల్లో ఉంటాయన్నారు. సెప్టెంబరు 7 శనివారం నాడు జరుపుకొనే వినాయకచవితికి అందరూ మట్టి విగ్రహాలకే పూజలు చేయాలని కోరారు. పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి భక్తులు తన ఇంట్లో వినాయక విగ్రహం ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారనీ పేర్కొన్నారు. మార్కెట్లో లభించే ప్లాస్టర్ ఆఫ్ పారస్ తో తయారు చేసిన విగ్రహాలు చాలా మంది వాడుతుంటారనీ వాపోయారు. అలాంటి విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయనీ హెచ్చరించారు. ధర్మ గ్రంథాల్లో మట్టి గణపతినే వాడాలని ఉందన్నారు. మట్టి గణపతిని పూజించడం వల్ల పాజిటివ్ ఎనర్జీ లభిస్తుందనీ పేర్కొన్నారు.గణపతి విగ్రహం హిందూ మత గ్రంథాల పురాణాల్లో కూడా ప్రస్తావించారన్నారు. వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా పూజించడం ద్వారా ఎక్కువ ఫలితాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. పండితులు చెబుతున్నారు. పాస్టర్ ఆప్ పారిస్ వాడడం వల్ల పర్యావరణానికి ముప్పు పొంచి ఉందనీ పేర్కొన్నారు.

### యువ శెట్టిబలిజ సంఘం వారు బాలుడి

# చికిత్స కోసం 30 వేల రూ ఆర్థిక సాయం



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన గుత్తుల ప్రకాష్ 4 సం గల కుమారుడు సాత్విక్ అతి చిన్న వయస్సు లోనే అక్యూట్ మైలోయిడ్ లుకేమియా (ఏయంఎల్ అనే వ్యాధితో బాధపడుతున్నాడు. ఇతనికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీ చేయవలసి ఉంది. ఇది క్యాన్సర్ వ్యాధికి సంబంధించినది ఈ ట్రీట్మెంట్ నిమిత్తం సుమారు 50 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైజాగ్ హాస్పటల్ యాజమాన్యం తెలియ జేశాయి. బాలుడికి వీలైనంత త్వరగ ఆపరేషన్ చేయాలని డాక్టర్లు తెలియజేసారు.ఈ విషయం తెలుసు కున్న కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘం వారు బాలుడి వైద్య చికిత్స కోసం 30 వేల రూ ఆర్థిక సాయం అందించారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి బాలుడి వైద్య చికిత్స కోసం సహాయం అందించాలని యువ శెట్టిబలిజ సంఘ సభ్యులు కోరారు.ఎవరైనా సహాయం అందించే వారు ఈ ఫోన్ పే నంబర్ 9948832106కు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువ శెట్టిబలిజ సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్ గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్,సెక్రటరీ శీలం కొండబాబు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థ సారథి ఆర్గనైజింగ్ సెక్రటరీ ముషిని వెంకట రమణ,జాయింట్ సెక్రటరీ కడలి భీమా,ట్రెజరరీ మామిడిశెట్టి బాలాజీ, కముజు శ్రీను, జోగి గని, బొక్కా పళ్ళంశెట్టి, కొప్పిశెట్టి శ్రీరామ్, కముజు వర ప్రసాద్,కముజు నాని, దయ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా అంతటా ఈ నెల30న

# వన మహోత్సవం

## జిల్లా అటవీశాఖ అధికారి ఎస్ భరణి

**కాకినాడ సిటీ**
**విశ్వం వాయిస్ న్యూస్**




ఈ నెల 30న జిల్లా స్థాయి వన మహోత్సవం కార్యక్రమాన్ని కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించ నున్నట్లు జిల్లా అటవీ అధికారి ఎస్.భరణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30న వనమహోత్సవం కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థుల భాగస్వామ్యం చేస్తు కాకినాడ జేఎన్టీయూలో వివిధ ప్రాంతాలతో కలిసి 3,000 మొక్కలు నాటుతున్నామని డీఎఫ్ఓ తెలిపారు. ఈ వన మహోత్సవం కార్యక్రమంలో కాకినాడ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు. అదే రోజు రంగరాయ మెడికల్ కాలేజీ గ్రౌండ్ (ఆర్.ఎం.సి. గ్రౌండ్)లో 1750 మొక్కలతో పాటు తుని మండలంలోని ఆరు గ్రామాల్లో 1100 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటడం ద్వారా సుస్థిరమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అభివృద్ధి చేసి దానిని పరిరక్షించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ మరియు అవగాహన కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి మొక్కలు నాటే కార్యకలాపాలు ఇతర అవగాహన కార్యక్రమాలు ఈ నెల పొడవునా నిర్వహించబడుతుందని జిల్లా అటవీ అధికారి ఎస్.భరణి తెలియజేశారు.

### వినాయక విగ్రహ ప్రతిష్ట నిమజ్జనానికి ముందస్తు

# అనుమతి పొందాల్సిందే

## సీతానగరం మండల తహసిల్దార్ ఎ. శ్రీనివాస్

**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్ :** కలెక్టర్ తూర్పు గోదావరి జిల్లా ఆర్ఎంయు వారి ఆదేశాలను అనుసరించి వినాయక చవితి పండుగను జరుపుకోవడానికి అనుమతి తప్పనిసరియని సీతానగరం మండల తహసిల్దార్ ఎ .శ్రీనివాస్ తెలియజేశారు. సీతానగరం మండల పరిధిలోగల అన్ని గ్రామ పంచాయతీలయందు వినాయక ఉత్సవ కమిటీ వారు వినాయక విగ్రహ ప్రతిష్టాపన, విగ్రహాలు ఊరేగింపు మరియు విగ్రహ నిమజ్జనానికి సింగిల్ విండో సిస్టం ద్వారా ముందస్తుగా దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన తెలియ చేయడమైనది.

# అప్రమత్తంగా వుండాలి

## తగిన జాగ్రత్తలు పాటించాలి



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** వైరల్ జ్వరాలు విపరీతం గా పెరుగుతున్న నేపథ్యం లో వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండపేట 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ కోరారు.వార్డు లో దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ మేరకు మందు పిచికారి చేసినట్లు తెలిపారు.పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు దోమలు ద్వారా అనేక వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా టైఫాయిడ్ వంటి జ్వరాలు బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిసరాలు శుభ్రపరచుకుని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. యుపిహెచ్ హాస్పిటల్ లో ఇచ్చే వైద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### హీరో సుమన్ సినీ ప్రపంచంలోనే

# ఆదర్శప్రాయుడు

## ధవలేశ్వరం భవితా సెంటర్లో ఘనంగా సుమన్ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కటింగ్ చేసిన ముద్దాల అను, ముత్యాల పోసికుమార్



**ధవలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ధవలేశ్వరం భవిత సెంటర్ నందు ప్రముఖ సినీ హీరో సుమన్ పుట్టినరోజు వేడుకలను. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దాల అను కేక్ కట్ చేసి. దివ్యాంగులకు తినిపించారు. ఆనంతరం అను మాట్లాడుతూ హీరో సుమన్ తన ఎంతో విలువైన స్థలాన్ని గతంలోనే ఆర్బి డిపార్ట్మెంట్ ఇచ్చారని, సుమన్ సినీ ప్రపంచంలోనే ఆదర్శప్రాయుడని కొనియాడారు. సుమన్ పుట్టినరోజు వేడుకలను ఇలాంటి దివ్యాంగుల పిల్లల మధ్య జరపడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్టి టీచర్స్ విశ్వపతి, స్కూల్ సిబ్బంది, కొరసాల చినబాబు, ముత్యాల సత్య తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలపై పునః సమీక్ష చేయాలి

## వాణిజ్య పన్నుల ఉద్యోగులు విజ్ఞప్తి




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** వాణిజ్య పన్నుల శాఖ లో 2.0 ప్రకారం చేపట్టిన బదిలీలపై పునః సమీక్ష చేయాలనీ వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ రవి శంకర్, జిఎస్టిఓబి శ్రీనివాస్, ఏఈఓ ఏం ఉల్లక్కిరావులు పేర్కొన్నారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం భోజన విరామ సమయంలో కార్యలయం వద్ద తమ డిమాండ్లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యంగా వ్యతిరేకంగా రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా జరిగిన బదిలీ లను రద్దు చేయాలని కోరారు.శాఖ పునర్వ్యవస్థీకరణ పేరిట జరిగిన విధ్వంసం పై దర్యాప్తు చేయాలనీ డిమాండ్ చేశారు. జిఎస్ టిఓ (ఏసిటిఓ)లకు చట్టబద్ధ అధికారాలు కల్పించాలన్నారు. సెంట్రల్ రిజిస్ట్రేషన్ యూనిట్( సి ఆర్ యు) ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సర్కిల్ వ్యవస్థ ను బలహీన పర్చే చర్యలను వ్యతిరేకిస్తు న్నామని పేర్కొన్నారు.రీజనల్ ఆఫీసు లు రద్దు చేయాలని కోరారు. అప్పటి వరకు బదిలీలు వాయిదా వేయాలని కోరారు.ఉద్యోగుల బదిలీలపై శాశ్వత విధానం రూపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిఎస్టిఓలు, ఏఈఓలు, ఈటిఏలతో బాటు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

### యుటిఎఫ్ మండల శాఖ

# గ్రేడింగ్ రిజిస్టర్ ఆవిష్కరణ

## యుటిఎఫ్ సేవలు అమూల్యమైనవి ముదునూరి వెంకట్రాజు(గబ్బర్ సింగ్)





**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉపాధ్యాయ వర్గానికి యుటిఎఫ్ సేవలు నిరూపమానవైనవని, అమూల్యమైనవని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు అలుపెరగని పోరాటం యుటిఎఫ్ చేస్తుందని మండల నాయకులు ముదునూరి వెంకట్రాజు (గబ్బర్ సింగ్) అన్నారు. యుటిఎఫ్ మండల శాఖ ముద్రించిన గ్రేడింగ్ రిజిస్టర్ లను ఆయన ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ అనేక పోరాటాల ద్వారా, ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక, పెన్షనర్లకు అనేక ప్రయోజనాలు చేకూర్చిందని కొనియా డారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతిబసు మాట్లా డుతూ ఈ రాష్ట్రంలో యుటిఎఫ్ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. మండల శాఖ ముద్రించిన గ్రేడింగ్ రిజిస్టర్లు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర కౌన్సిలర్ ఎస్. వి.వి. ఎన్.ఎస్ ప్రసాద్ అన్నారు.అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో ముదునూరి వెంకట్రాజుకి కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం సహ కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాస్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.రామకృష్ణ, సిహెచ్.సుధాకర్ బాబు, సహాధ్యక్షులు ఎం. సురేష్ బాబు, కోశాధికారి కడలి ప్రసాద్, ఆఫీస్ బ్యారర్స్ శ్యామ్, వాసుకీ, ఆర్వివి సత్యనారాయణ, కె.వి. సత్యనారాయణ, కారింకి ప్రసాద్,చిప్పాడ సత్యనారా యణ, సాయిరాం, రవి,అద్దేపల్లి సురేష్, కొండేపూడి ప్రసాద్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లి సత్తిబాబు,అనంతలక్ష్మి, పంతం సందీప్ చేతులు మీదుగా

# ముత్తూట్ మనీ గోల్డ్ లోన్ బ్రాంచ్ ఘనంగా ప్రారంభం






**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ముత్తూట్ మనీ గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ కాకినాడ రీజినల్ మేనేజర్ కె.సారయ్య ,ముత్తూట్ మనీ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ ఎస్.ఎన్.ఎస్.ఎస్. శ్రీనివాసరావు ,ముత్తుట్ ఫైనాన్స్ లిమిటెడ్ అడ్మిన్ మేనేజర్ ఎస్.వేంకటేశ్వరరావు ,ఇంద్రపాలెం బ్రాంచ్ మేనేజర్ ఇ.వి.ఎన్.ప్రభావతి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు సందీప్,కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు,అనంతలక్ష్మి చేతులు మీదుగా ముత్తూట్ మనీ గోల్డ్ లోన్ బ్రాంచ్ ఘనంగా ప్రారంభించారు. ముత్తుట్ ఫైనాన్స్ లిమిటెడ్ అడ్మిన్ మేనేజర్ ఎస్.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ముత్తూట్ మనీ గోల్డ్ లోన్ ఇంద్రపాలెం 719 వ బ్రాంచ్ ,ముత్తుట్ ఫైనాన్స్ మరియు ముత్తూట్ మనీ లిమిటెడ్ 6000 బ్రాంచ్ లు కాకినాడ రిజన్ 53 బ్రాంచ్ లు కలవని ఇతర బిజినెస్ గోల్డ్ లోన్ ,గోల్డ్ కాయిన్స్, ఇన్సూరెన్స్ మరియు వెహికిల్ ఇన్సూరెన్స్ గలవు. ఇతర యాక్టివిటీస్ పై దృష్టి మా సంస్థకు ఒక ప్రత్యేకత ఉందని దానిలో భాగమే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా హెల్త్ , విద్య మరియు మ్యారేజ్ లకి ఆర్థిక సహాయం నిమిత్తం భరోసా ఇచ్చే ఏకైక సంస్థ అని పత్రిక పూర్వకంగా తెలిపారు.

# ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించండి

## జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా వ్యాధుల ప్రొఫైల్ ను సమర్పించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పీహెచ్సీలు సిహెచ్సిలు వారీగా సాధారణంగా నమోదవుతున్న వ్యాధుల వివరాలను సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో వైరల్ జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో రోజుకు ఎన్ని జ్వరాల కేసులు నమోదు అవుతున్నాయి? ప్రైవేటు ఆసుపత్రిలో నమోదైన కేసుల వివరాలను పీహెచ్సీలకు ఎవరు అందిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర బాధితులకు చికిత్స అందించడం ద్వారా వైరల్ జ్వరాల వ్యాప్తిని అడ్డుకోవాలన్నారు. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న గ్రామాలను గుర్తించి మెడికల్ క్యాంపులను నిర్వహించి జ్వర పీడితులకు చికిత్స అందించాలన్నారు.జిల్లా లోని ప్రైవేటు ఆసుపత్రులకు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హెల్త్ సూపర్వైజర్ లను ట్యాగ్ చేసి జ్వర పీడితులు, సీజనల్ వ్యాధుల బారిన పడిన వారి వివరాలను రోజువారీగా సేకరించాలన్నారు. మూడు రోజుల్లోగా పీహెచ్సీల వారీగా ఆయా ప్రాంతాలలో నమోదవుతున్న వ్యాధుల ప్రొఫైల్ ను కలెక్టరేట్కు సమర్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాలు పట్టణాలలో ప్రభలే అంటువ్యాధులు అనవసరమైన నీటి నిల్వ ల వల్ల దోమలు ఉత్పన్నమై వాటిద్వారా ప్రబలే మలేరియా డెంగ్యూ జ్వరములు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాజోలు సిహెచ్సీలో దయాలసిస్ కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో రెవిన్యూ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు .జిల్లా వ్యాప్తంగా రోజుకు సరాసరిగా 150 జ్వరాల కేసులు నమోదవుతున్నాయని, క్షేత్రస్థాయిలోనే చికిత్సలు అందిస్తున్నామని హై ఫీవర్ ఉన్న కేసులను పీహెచ్సీలు సిహెచ్ లకు రిఫర్ చేస్తున్నామని వైద్యాధికారులు కలెక్టర్ కి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఈ సంవత్సరం లో 61 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ దుర్గారావు, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డాక్టర్ సుమలత , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర నుయ్యి
# పూడ్చివేతకు చర్యలు

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక 8వ డివిజన్లో ప్రమాదకరంగా ఉన్న నుయ్యిని పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సదరు డివిజన్ ప్రకాశంనగర్ రౌండ్ పార్కులో వినాయకుడి ఆలయాన్ని ఆనుకున్న గతంలో సొసైటీ వారు ఏర్పాటు చేసిన పురాతన నుయ్యి ఒకటి ఉంది. ప్రస్తుతం ఆ నుయ్యి ప్రమాదకరంగా ఉండడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం మాజీ కార్పొరేటర్, టిఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, నగర పాలక సంస్థ ఎస్ఈ తదితరులతో కలిసి పరిశీలించారు. ఆ నుయ్యి ప్రమాదకరంగా మారే పరిస్థితి ఏర్పడినందున భవన శిధ్దిలాలు వేసి ఆ నుయ్యిని పూడ్చి వేయాలని నిర్ణయించినట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. పార్కునకు, ఆలయానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాధ్యమైనంత త్వరగా నుయ్యి పూడ్చివేత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## పన్నుల వసూళ్లలో కాకినాడ
# నగరపాలక సంస్థ ముందంజ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్**

పన్నుల వసూళ్లలో కాకినాడ నగరపాలక సంస్థ అన్ని మున్సిపాలిటీల కన్నా మిన్నగా ఉందని రాష్ట్ర ఐదవ ఆర్థిక సంఘ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులతో కలిసి కాకినాడ నగరపాల సంస్థకు విచ్చేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్‌తో పాటు, జిల్లాలోని పలు మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కమిషనర్లతో సమావేశమయ్యారు. పన్నులు నూరు శాతం ఏవిధంగా వసూలు చేయవచ్చు, పెండింగు బకాయిలు, ఆదాయ మార్గాలు ఇలా నగరపాలక సంస్థ ఆర్థిక పరిపుష్టికి ఏవిధంగా అడుగులు వేయాలి? వంటి అంశాలపై సమీక్షించారు. కాకినాడ నగర పాలక సంస్థ ఆదాయ, వ్యయ వివరాలు, ఆస్తి, ఇంటి, ఖాళీ స్థలాలపై పన్నులు, ప్రకటనల ఆదాయం ఎంతెంత వసూలైంది? ఇంకెంత రావాల్సి ఉంది? వంటి వివరాలను కమిషన్ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. పన్నుల వసూలు విషయంలో కాకినాడ నగర పాలక సంస్థ ఇతర మున్సిపాలిటీల కంటే మెరుగ్గా ఉందని వెల్లడించారు. రాష్ట్ర ఐదో ఆర్థిక సంఘం కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కె.వి. రమణారెడ్డి, ఎం.ప్రసాద్ రావు, ఎంవీఎన్.పద్మారావు, కే. కృపారావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శేఖర్, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ పృథ్వీ చరణ్, ఏసీపీ నాగశాస్త్రులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పట్టువదలని విక్రమార్కుడు

**ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మృతుల కుటుంబాలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ**

**మా ఎమ్మెల్యే మా పాలిట దేవుడు అంటున్న బాధ్యత కుటుంబాలు**



**పి గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గత మే 14వ తారీఖున పి.గన్నవరం మండలం ఊడిమూడి వద్ద ప్రధాన రహదారిలో ట్రాక్టరు పై ధాన్యం ఎగుమతి చేస్తుండగా ఆర్టీసి బస్సు ఢీకొని ఐదుగురు వ్యక్తులు మృతి చెందిన విషయం విదితమే..అప్పట్లో ప్రమాదం జరిగిన వెంటనే విషయం తెలుసుకొని అప్పటికి ఇంకా గిడ్డి సత్యనారాయణ ఎమ్మెల్యే కాకపోయినా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించి అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలను వేగవంతం చేశారు. అప్పటి కలెక్టర్ శుక్లాతో మాట్లాడి సీయం సహాయనిధి కింద మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు వచ్చే విధంగా కృషి చేసారు. కానీ ఈ ఆర్ధిక సహాయం మృతుల కుటుంబాలకు ఇవ్వకుండా అప్పటి ప్రభుత్వ అధికారులు పెడచెవిన పెట్టారు. దీనితో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మృతుల కుటుంబాలకు భరోసా కల్పించాలని ఛాలెంజ్ గా తీసుకొన్న ప్రస్తుత ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పదే..పదే.. ఈ విషయంపై సీయంఓ కార్యాలయానికి, పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళారు. చనిపోయిన ఐదుగురు వ్యక్తుల కుటుంబాలు పేదరికంతో దుర్భర జీవితం గడుపుతున్నారని వారిని ప్రభుత్వం తరుపున ఆదుకోవాల్సిన ఆవశ్యకతను వారికి వివరించి ప్రకటించిన రూ.5 లక్షల సీయం రిలీఫ్ ఫండ్ ను రూ. పది లక్షలకు పెంచాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సీయం చంద్రబాబును, డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ను కోరారు. అంతటితో ఆగకుండా విజయవాడ వెళ్ళినప్పుడల్లా సీయంఓ కార్యాలయంలో దీనిపై ఒత్తిడి తెచ్చి చివరకు సాధించారు. ఒక్కొక్క బాధిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఐదుగురి మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గిడ్డి ఒప్పించారు.

# 2వ తేదీ నుంచి యనిమేటర్ల రిలే నిరాహార దీక్షలు

**రాజకీయ తొలగింపులు ఆపాలని, బకాయి 6 నెలల వేతనాలకై డిమాండ్**




**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో యానిమేటర్లను రాజకీయ కారణాలతో తొలగించడానికి ఆపాలని బకాయి పెట్టిన ఆరు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలని కోరుతూ సెప్టెంబర్ రెండో తేదీ నుంచి డిఆర్డిఏ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని సిఐటియూ అనుబంధ ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం ధర్నా నిర్వహించి డిఆర్డీఏ సూపరింటెండ్ గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వివోఏ సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగాభవాని మాట్లాడుతూ, అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న యానిమేటర్లను వైసీపీ అభిమానులు అనే ముద్రవేసి ఉద్యోగాల నుండి తొలగిస్తూ ఆ పోస్టులను తమ కార్యకర్తలకు ఖరీదుకు అమ్ముకుంటున్నారని విమర్శించారు. సెర్ప్ అధికారుల ఆదేశాలు లేకుండా, గ్రామసభ తీర్మానం గాని, ముందస్తు నోటీసు ఇవ్వకుండా కేవలం కూటమి నాయకుల ఆదేశాల మేరకు జిల్లాలో యనిమేటర్ల తొలగింపులు జరుగుతున్నా యని, వీటిని అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణం తొలగింపులు ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వివోఏ సంఘం నాయ కులు ఈశ్వరి, అమ్మాణి, సత్యవేణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటించని
# పరిశ్రమలు, కర్మాగారాలపై కఠిన చర్యలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలు, కర్మాగారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. గత జూలై నెలలో ఎన్టీఆర్ జిల్లాలోని బుదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరిశ్రమలు కర్మాగారాలలో ప్రమాదాలను నివారించడానికి కర్మాగారాలు పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా అన్న అంశంపై క్షేత్రస్థాయిలో వెరిఫై చేసి నివేదించడానికి డిస్టిక్ లెవెల్ సేఫ్టీ అండ్ వెల్ఫేర్ అసెస్మెంట్ కమిటీని గత జులై నెలలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జిల్లాలోని 27 ప్రమాద భరితమైన పరిశ్రమలను గుర్తించి ఆయా పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను వెరిఫై చేసి జాయింట్ ఇన్స్పెక్షన్ రిపోర్టును జిల్లా కలెక్టర్కు సమర్పించింది. ఈ అంశంపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో డిస్టిక్ లెవెల్ సేఫ్టీ అండ్ వెల్ఫేర్ అసెస్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 27 పరిశ్రమల ప్రతినిధులు, కమిటీ సభ్యులతో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మోనియా నిర్వహణకు సంబంధించిన ఫ్యాక్టరీలు 7, హెక్సాన్ సాల్వెంట్ నిర్వహణ కు సంబంధించిన ఫ్యాక్టరీలు 7, పెస్టిసైడ్ సంబంధిత ఫ్యాక్టరీలు 2, పేపర్ పేపర్ పరిశ్రమకు సంబంధించిన ఫ్యాక్టరీలు 6, స్టీల్ పరిశ్రమలు 2 ఉన్నాయన్నారు. జిల్లాలోని 27 పరిశ్రమలలో డిస్టిక్ సేఫ్టీ అండ్ వెల్ఫేర్ అసెస్మెంట్ కమిటీ భద్రతా ప్రమాణాలను పరిశీలించి నివేదిక సమర్పించిందన్నారు. కే గంగవరం అసెంట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ లో డైజెస్టర్స్ ను టెస్టింగ్ చేయించుకోవాలని నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఐదు ఇండస్ట్రీలకు అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు తీసుకోవాల్సి ఉందని.. 14 రోజుల్లో సంబంధిత యాజమాన్యాలు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు తీసుకోవాలని ఆదేశించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, రోజువారి కూలీలను ఈ- శ్రామ్ పోర్టల్ లో నమోదు చేసుకుని ప్రమాదాలు సంభవించినప్పుడు బీమా సౌకర్యం పొందేలా అవగాహన కల్పించాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కర్మాగారాలన్నీ ఆంధ్రప్రదేశ్ కార్మాగార చట్టాలకు లోబడి పనిచేయాలని భద్రతా ప్రమాణాల విషయంలో రాజీ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు వారాల లోపు అధికారులు సూచించిన భద్రత ప్రమాణాలను అన్నింటిని పాటించేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలు కర్మాగారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పార్థసారథి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డీకే పీ ప్రసాద్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ పార్థసారథి, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, కర్మా గారాల యాజమాన్యాలు , గెయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# సెప్టెంబర్ 2న ఉపముఖ్యమంత్రి జన్మదినం

**క్లీన్ ఆంధ్ర.. గ్రీన్ ఆంధ్ర కార్యక్రమానికి పిలుపు**



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సెప్టెంబర్ 2. పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు అందరికీ పెద్ద పండుగ. సాధారణంగా పవన్ పుట్టిన రోజు అంటే అభిమానుల హంగామా అంతా ఇంతా కాదు. ఆయన నటించిన గబ్బర్ సింగ్ చలన చిత్రాన్ని రెండో సారి కూడా విడుదల చేస్తున్నారు. పవన్ పుట్టిన రోజుని ఘనంగా పండుగలా చేసుకోడానికి అభిమానులు సిద్ధం అవుతున్నారు. అయితే రాజకీయాల్లో గెలిచాక ఆయన ఉపముఖ్యమంత్రి, మంత్రి అయ్యాక పవన్ కళ్యాణ్ మొదటి పుట్టిన రోజు కావడంతో రాజకీయంగా కూడా పవన్ పుట్టిన రోజుకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఈ క్రమంలో పవన్ పుట్టిన రోజున క్లీన్ ఆంధ్ర%ూ% గ్రీన్ ఆంధ్ర%ూ% అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని జనసేన పార్టీ సంకల్పించింది. ఫలితంగా పవన్ కళ్యాణ్ కు పర్యావరణ ప్రేమికుడు, ప్రకృతి సంరక్షకుడు అనే బిరుదులు కూడా వచ్చి చేరాయి. ఈ సందర్భంగా తర తరాలకు ప్రకృతి ఫలాలను అందించే దేశీయ మొక్కలను నాటుదాం, భావితరాలకు స్వచ్ఛమైన పకృతిని అందిద్దాం అని జనసేన పార్టీ అధికారిక ప్రకటన చేసింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మొక్కలు నాటుతున్న ఓ చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసి.. ఒక ప్రభుత్వం పరిపాలన కాలం 5 సంవత్సరాలు, మనిషి సగటు జీవిత కాలం 67 సంవత్సరాలు, ఉసిరి చెట్టు జీవిత కాలం 70 సంవత్సరాలు, నేరేడు చెట్టు జీవిత కాలం 100 సంవత్సరాలు, చింత చెట్టు జీవిత కాలం 100 సంవత్సరాలు, వేప చెట్టు జీవిత కాలం 200 సంవత్సరాలు, రావి చెట్టు జీవిత కాలం 2,500 సంవత్సరాలు.. తరాలు మారుతాయి కానీ మీరు నాటే ఒక మొక్క మరో 2 తరాలకు ఆక్సిజన్, పండ్లు, ఔషధ ఫలాలు, పర్యావరణ సమతుల్యత అందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తుంది. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మీరు ఇచ్చే నిజమైన జన్మదిన బహుమతి భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించడమే అంటూ జనసేన పార్టీ పోస్ట్ చేసింది. దీంతో ఈ పోస్ట్ వైరల్‌గా మరింది.

## డాక్టర్ ప్రమాద బాధితులకు చెక్కులు అందజేసిన
# ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పి. గన్నవరం మండలంలోని ఊడిమూడి గ్రామంలో మే 14వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేసిందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి. గన్నవరం లోని క్యాంపు కార్యాలయం వద్ద ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్స్ గ్రేషియా చెక్కులను చిలకలపూడి మణి బాబు. చిలకలపూడి సురేష్. ఇరి కట్లయ్య. నూకపై శివ. వాసంశెట్టి సూర్యనారాయణ. బాధిత కుటుంబాల వారికి అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాల వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ద్వారా తాను రూ.10 లక్షలు చొప్పున నష్టపరిహారాన్ని అందించేందుకు సాయశక్తుల ప్రయత్నించారని తెలిపారు. 5 కుటుంబాలకి రూ,, 50 లక్షలు అందచేశారు ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో సత్యనారాయణ, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మిశ్రీనివాస్. వైస్ ఎంపీపీ చెల్లిబోయిన గంగాదేవి. వాసంశెట్టి కుమార్.పి. గన్నవరం నియోజకవర్గ తెదేపా కన్వీనర్ నామన రాంబాబు, డొక్కా నాథుబాబు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సమైక్య అధ్యక్షులు ఆదుమూలం సూర్యనారాయణ. ఎంపీటీసీ పల్లి మోషే. స్థానిక నాయకులు సాదనాల శ్రీ వెంకట సత్యనారాయణ, మద్దా సుబ్బారావు. కొల్లేటి శ్రీనివాస్. తాటికాయల శ్రీనివాస్ గిడ్డి ఆనంద్.యర్రంశెట్టి సాయిబాబు, అరిగెల సూరిబాబు,ఆదిమూలం సూరయ్య కాపు, నూకపెయ్యి ప్రసన్నకుమార్, మైపాల తాతాజీ, కోట రాజేంద్రప్రసాద్. సంసాని పెద్దిరాజు. చేరు శీను బాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళను కలసిన
# అంగర ఎస్ఐ



**మండపేట టౌన్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం అంగర ఎస్.ఐగా భాద్యతలు చేపట్టిన టి. రవి కుమార్ బుదవారం మండపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసారు.పుల మొక్కను అందించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

## కొబ్బరి రైతులు
# ఎదుర్కొంటున్న సమస్యలు




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో అమలాపురంలో రెండవ రోజు అఖిల భారత కొబ్బరి రైతుల సదస్సు జరిగింది. కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కొబ్బరికాయలకు గిట్టుబాటు ధర కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళాలని సదస్సు తీర్మానించింది అమలాపురం కొబ్బరి రైతుల సదస్సుకు హాజరైన అఖిల భారత కొబ్బరి రైతుల సంఘం కన్వీనర్ సుందర్ రాజన్, బీకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహినీ మోహన్ మిశ్రా, రాష్ట్ర అధ్యక్షుడు పరిమి రాఘవులు, సీనియర్ జర్నలిస్టు నడింపల్లి సీతా రామరాజు ఏపి, తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల కొబ్బరి రైతు ప్రతినిధులు ముఖ్యఅతిథిగా అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు హాజరు అయ్యారు.

## పార్టీ సభ్యత్వాలపై
# దృష్టి పెట్టండి

**బిజెపి నాయకులు యాళ్ల దొరబాబు**




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

తాళ్లరేవు మండలంలొ బిజెపి పార్టీ సభ్యత్వాల నమోదుకై మండల అధ్యక్షులు కొప్పనాతి దత్తాత్రేయ వర్మ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు రావడం జరిగింది యాళ్ల దొరబాబు మాట్లాడుతూ అదేవిధంగా పార్టీ సభ్యత్వాలపై దృష్టి పెట్టి మన జిల్లాలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేయాలంటూ సభ ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు గనిశెట్టి వెంకటేశ్వరరావు అజయ్ వర్మ నిమ్మకాయలేశ్వర్ రావ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పవర్ లిఫ్టింగ్ టీం ఎంపిక



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

సెప్టెంబర్ 14 మరియు15 తేదీల్లో అమలాపురంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పవర్ లిఫ్టింగ్ టీం ను ఎంపిక చేశారు. హెల్త్ అండ్ ఫిట్నెస్ జి మ్ లో సెలక్షన్స్ కమిటీ చైర్మన్ మరియు మెంబర్స్ గా మట్టపర్తి సముద్రం అండ్ డి ఆర్ కే నాగేశ్వరరావు, జి గణేష్ బాబు, కత్తుల శ్రీనివాసరావు, పి రత్నకుమారి అండ్ సిహెచ్ రాజబాబు లు వ్యవహరించి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ అండ్ మాస్టర్స్ ( మెన్ అండ్ ఉమెన్ ) విభాగాల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 70 మంది క్రీడాకారులలో మెరిట్ చూపించిన 30 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం జరిగిన అభినందన కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎనుముల పద్మరాజు ఈ క్రీడా పోటీలు మంచి భవిష్యత్తుని ఇస్తాయని శుభాకాంక్షలు తెలిపారు. సెక్రెటరీ వంటేద్దు వెంకన్న నాయుడు మాట్లాడుతూ క్రీడాకారుల్లో క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ విధమైన పోటీలను నిర్వహిస్తున్నామని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సెలక్షన్స్‌కి పిఈటివి బుజ్జి, జాతీయస్థాయి పవర్ లిఫ్టర్లు ఎం వీరేంద్ర, పి వందన, బి అప్పన్న, బి యశ్వంత్, జిమ్ కోచ్ లు సహకరించారని కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.

సినీ వాయిస్ CINEMA

## టాలీవుడ్‌లో రష్యా భామ!



టాలీవుడ్‌లో విదేశీ భామలు నటించడం అన్నది చాలా రేర్. రాజమౌళి, సింగీతం శ్రీనివాసరావు లాంటి స్టార్ డైరెక్టర్లు విదేశీ నటుల్ని తీసుకొచ్చి సాహసాలు చేయాలి తప్ప! మిగతా వారెవ్వరూ వాళ్ల జోలికి వెళ్లరు. ఆర్ఆర్ఆర్ చిత్రంలో బ్రిటన్ బ్యూటీ ఒలివియో మోరీస్, అలీసన్ డూడ్డి లాంటి వారిని తన కథలో పాత్రలకు అవసరం మేర జక్కన్న తీసుకొచ్చారు. అంతకు ముందు సింగీతం వెల్కమ్ ఒబామా సినిమా లో చైల్డ్ ఆర్టిస్ట్ పాత్ర కోసం రిచెల్ అనే ఓ బాలుడిని తీసుకొచ్చాడు. ఆ బాలుడి చుట్టూనే ఆ కథ ఉండటంతో తప్పలేదు. వీళ్లు గాకీ విదేశీ భామల కేటగిరికి సన్నిలియోన్ లాంటి వాళ్లు వస్తారు. ఇక బ్యాక్ గ్రౌండ్‌లో పనిచేసే విదేశీయులున్నా? వాళ్లంతా లెక్కలోకి రానివారే. వీళ్లందరికంటే ముందు తీన్మార్ సినిమాలో రష్యాకి చెందిన అన్నాలెజ్నీవా కూడా నటించారు. అందులో ఆమె పవన్ కళ్యాణ్‌కి జోడీగా ఓ పాత్ర చేసారు. ప్రస్తుతం ఆమె పవన్ కళ్యాణ్ భార్య అన్న సంగతి తెలిసిందే. తాజాగా అదే రష్యా నుంచి మరో భామ టాలీవుడ్‌కి దిగుమతి అయింది. లియుబా పామ్ అనే అమ్మడు ఎంట్రీ ఇచ్చింది. నిన్ను వదలను అనే హారర్ సినిమాలో నటిస్తుంది. షిరాజ్ మోహదీ దర్శకత్వంలో అశోక్ కుల్లర్ నిర్మిస్తోన్న చిత్రమిది. ఇందులో లియూబా ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఆమె రష్యాలోనటే కాదు. సింగర్ గా, నిర్మాతగా రాణిస్తుంది. వెబ్ సిరీస్ లకు రైటర్ గానూ ఈ అమ్మడు పనిచేసింది. మొత్తానికి టాలీవుడ్ క్రేజ్ రష్యా బ్యూటీలకు బాగానే ఎక్కేసిందని తెలుస్తుంది. అన్నాలెజ్నీవా తర్వాత టాలీవుడ్ లో లియూబా కూడా బాగా ఫేమస్ అవ్వాలని నెటి జనులు కోరుకుంటున్నారు. టాలీవుడ్ లో రైటర్లకు మంచి డిమాండ్ ఉంది.

## అందాల రకుల్ కవ్వింపులు



కేరింత సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుని తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా నిలిచిన విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఒకానొక సమయంలో చేతిలో అర డజను సినిమాలు చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ మరియు కోలీవుడ్ లో కూడా బిజీ బిజీగా సినిమాలు చేసిన ఈ అమ్మడికి ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో వరుసగా ఫోటో షూట్స్ తో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా రెడ్ డ్రెస్ లో కవ్వించే చూపులతో భలే ఉందే అంటూ నెటిజన్స్ ని కవ్వించింది. అందాల రకుల్ కవ్వింపుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అయినా కూడా ఈ అమ్మడికి దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు. ఈ స్థాయి అందాల ఆరబోత చేసినా కూడా హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కు ఆఫర్లు దక్కడం లేదు అనేది కొందరి అభిప్రాయం. రకుల్ ప్రీత్ సింగ్ తాజా ఫోటో షూట్ తో కవ్విస్తున్న తీరుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇదే స్థాయిలో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు హీరోయిన్ గా మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఇండియన్ 2 లో రకుల్ ప్రీత్ సింగ్ కీలక పాత్రలో కనిపించబోతుంది. ఇండియన్ 2 తర్వాత ఈమె మళ్లీ బిజీ అయ్యేనా చూడాలి.

## ఇదంతా మీ వల్లే.. ఊర్వశి ఎమోషనల్ !



బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా గురించి సోషల్ మీడియా ఉపయోగించే వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ 2024లో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ 10 భారతీయులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకుంది. ఈమెకు ఇంస్టాగ్రామ్ లో సుమారు 72.9 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా అభిమానులు ఫాలో అవుతున్న నటీమణులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకోవడం తో పాటు ఈ ఘనత సాధించిన అతి తక్కువ వైశం వ్యక్తిగా కూడా ఊర్వశి రౌతేలా ఇప్పుడు బాగా పాపులర్ అయ్యారు. ఊర్వశి రౌతేలా ఫార్చ్ టాప్ 10 లిస్టులో ఎంట్రీ ఇవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 2013లో సినీ ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ నెట్వర్క్ ఇప్పుడు 770 కోట్లు అని అంచనా. అయితే ఇది ఆమెకు వారసత్వంగా వచ్చిన ఆస్తి కాదు.. ఇందులోని ప్రతి రూపాయి ఆమె ఎంతో కష్టపడి సంపాదించింది. ఒకరకంగా చెప్పాలి అంటే కింగ్ కోహ్లీ, మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంటే కూడా ఈమెకే ఇంస్టాగ్రామ్ లో ఫాలోయింగ్ ఎక్కువ. ఇదంతా ఆమె తన పట్టుదలతో, ఎంతో క్రమశిక్షణతో సాధించిన విజయం. గతంలో ఒకసారి ద యంగెస్ట్ ఇండియన్ అచీవర్ రికార్డ్ ఫోర్బ్స్ టాప్ 10 లిస్టులో ఈమె పేరు నమోదయింది. సంవత్సరాలు గడిచే కొద్దీ ఈ రికార్డులు పెరుగుతున్నాయి తప్ప తగ్గే సూచనలు కనిపించడం లేదు. గత కొద్ది సంవత్సరాలుగా భారత దేశంలోనే కాకుండా ఇంటర్నేషనల్ ప్లాట్ఫామ్స్ లో కూడా ఊర్వశి రౌతేలా బాగా పాపులర్ అయింది. ఇది నేను ఎంతో కష్టపడి సొంతంగా సంపాదించుకున్నటువంటి అభిమానం. మీ అందరి సహాయం వల్లే నాకు ఇంత సక్సెస్ అందుతోంది. ఈరోజు మీ అందరి సహకారంతోటే నేను ఈ అరుదైన గుర్తింపు తెచ్చుకోగలిగాను" అని ఊర్వశి రౌతేలా తను ఆనందాన్ని వ్యక్తీకరించారు. అంతేకాదు తనని ఎంతగానో అభిమానించి ఆదరించే అభిమానులు ఎప్పుడూ తన పట్ల గర్వంగా ఉండేలా ప్రవర్తిస్తానని ఈ నేపథ్యంలో ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె గ్లోబల్ ఇండియన్ సూపర్ స్టార్ ఊర్వశి రౌతేలా, జెస్సీ గిల్ చిత్రాలతో చాలా బిజీగా ఉన్నారు. ఇవి కాక అక్షయ్ కుమార్ నటిస్తున్న వెల్కమ్ 3, నందమూరి బాలకృష్ణ 109 లాంటి పెద్ద ప్రాజెక్ట్స్ లోకూడా ఆమె నటిస్తున్నారు.

### సమస్యలు పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్‌కు నాలుగవ తరగతి

## ఉద్యోగుల విన్నపము

### సానుకూలంగా స్పందించిన కమీషనర్



**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ నగర పాలక సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం కమీషనర్ భావనకు వినతి పత్రం సమర్పించారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు, అధ్యక్షుడు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ ఏళ్ళతరబడి సేవలు అందిస్తున్న నగర పాలక సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగులకు గుమాస్తాలుగా, బిల్ కలెక్టర్లు గా ప్రమోషన్లు అమలు కావడం లేదన్నారు. ఒకే క్యాడర్ లో మార్పులకు అవకాశం కల్పించాలన్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులు ఏదైనా విన్నపము అందించినప్పుడు ఎండార్స్మెంట్ ఇప్పించాలన్నారు. అదేవిధంగా ఆదివారం, సెలవు దినాల్లో పని చేసినవారికి మరొకరోజు ఆప్షనల్ సెలవు ఇప్పించాలన్నారు. దీనిపై కమీషనర్ భావన స్పందిస్తూ ప్రమోషన్లకు ఖాళీల గురించి ఆరా తీసారు. సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం పట్ల నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం. సత్తిరాజు, పి. భవాని, ఎం. వి.శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్, జి. దుర్గారావు, ఐవి దుర్గారావు, కమల హాసన్, ఎన్. శివ, సుమంగళి, వై. జయరాజు, ఎం. కనకరాజు, కె. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలు స్వంతవనరులు ఏర్పాటు చేసుకోవాలి





**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము శ్రీ జిఎంసి బాలయోగి సమావేశ మందిరమునందు ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి అధ్యక్షతన మరియు ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కె.వి. రమణారెడ్డి ఎం ప్రసాద్ రావు. ఎంవిఎన్. పద్మారావు. కే కృపారావు మరియు జిల్లా పరిషద్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యములో కాకినాడ జిల్లాకు సంబంధించిన డీఎల్డీవోలు, డిఎల్పిఓ లు, ఎంపీడీవోలు, ఈవోపిఆర్ ఆర్డీలు పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచ్ లతో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఇంటరాక్టివ్ సమావేసము ఏర్పాటు చేసి అందు పంచాయతీ రాజ్ చట్టము అమలు మేరకు గ్రామస్థాయి లోనూ, మండల స్థాయిలోనూ, జిల్లా పరిషత్ స్థాయిలోనూ స్వంత వనరులను ఏ విధంగా అభివృద్ధి చేసుకొనవలెను పన్నులు నూరు శాతము ఏవిధముగా వసూలు చేయవచ్చును పెండింగు బకాయిలు ఏవిధముగా వసూలు చేయవచ్చును మొదలగు అంశములమీదను అదేవిధముగా రాబడులు ఏ విధంగా పెంచుకోవాలి. వాటి ద్వారా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు ఏవిధముగా చేయవచ్చును వంటి మొదలగు అంశములమీద ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఎస్. రత్నకుమారి మరియు ఇతర ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సమావేశము నిర్వహించారు సదరు సమావేశము నందు ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రధానమైన ఆస్తి పన్ను రాబడిలో ఇంటి పన్ను ప్రాముఖ్యమైనది అనియు సదరు పన్ను వసూలు విషయంలో పంచాయతీ కార్యదర్శులు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. నూరు శాతం వసూలురాబట్టుటకు ఏ విధమైన పద్ధతులు అవలంబించాలి అనే అంశముల మీద పలు సూచనలు చేసి వారి ద్వారా తెలియపరిచిన అంశములను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియపరిచారు. అదే విధంగా ఇతర ఆస్తి పన్నులైన ప్రచారపు పన్ను, ఇతర పన్నులు. ఆక్షన్స్. ఫిష్ ట్యాంక్ వేలములు మొదలైన రాబడి పెంచే వాటిపై తీసుకున్న చర్యలు, అవలంబించవలసినటువంటి కొత్త సూచనలు సభ్యుల నుండి సేకరించి వివరించుట జరిగినది. తదుపరి మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ, గ్రామస్థాయిలోనూ 2 సంవత్సరముల నుండి పెండింగ్ లో ఉన్న స్టాంపు డ్యూటీ, సీనరీ చార్జెస్ మరియు ఇతర గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులు మరియు 15 ఫైనాన్స్ కమిషన్ గ్రాండ్ నిధులు ప్రభుత్వం నుండి విడుదలవుటకు నివేదికలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించగలమని ఫిఫ్త్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సమావేశంలో సభ్యులకు వివరించారు. ఈ సమావేశమునకు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏ. రామచంద్రమూర్తి కాకినాడ జిల్లా- డిపిఓ - డిఎల్పిఓ డిఎల్డీఓ మరియు కాకినాడ జిల్లా కు చెందిన 20 మండలాల ఎంపీడీవోలు, ఈవోపీఆర్ %డ% ఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచులు హాజరైయారు

## దివ్యాంగుల డిజిటల్ విద్యపై ప్రత్యేక ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం




**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దివ్యాంగుల విద్యలో ట్యాబ్ ల విని యోగంపై సహిత విద్య రిసోర్స్ పర్సన్లకు (ప్రత్యేక ఉపాధ్యాయులు) కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో విధాన గౌతమి సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు డాక్టర్ వై నరసింహం, డాక్టర్ ఎన్ అమ్మి నాయుడులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు డిజిటల్ విద్యను అందించడంలో ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త చామంతి నాగేశ్వరరావు మాట్లా డుతూ దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని వీటిని ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమగ్ర శిక్ష రాష్ట్ర సహిత విద్య విభాగం కన్సల్టెంట్ డాక్టర్ నరసింహం మరియు సహాయక సమన్వయకర్త డాక్టర్ ఎన్. అమ్మినాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగుల్లో అభ్యాసన ఫలితాలను రాబట్టిందుకు దివ్యాంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా ట్యాబ్లను పంపిణీ చేసిందన్నారు. ఇందులో ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో పాటు 33 రకాల యాప్ లను అప్లోడ్ చేయడం వల్ల దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. శిక్షణను జిల్లా సహిత విద్య సమన్వయకర్త చామంతి నాగేశ్వరరావు పర్యవేక్షించగా, డిజిటల్ విద్యపై రాష్ట్ర కీ రీసోర్స్ పర్సన్స్ గా బి.మహాలక్ష్మి నాయుడు, పి.సునీల్ కుమార్ వ్యవహరించి ప్రత్యేక ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం లో యాప్ లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కంప్యూటర్ అసిస్టెంట్ మురళి,జిల్లాలో భవితా కేంద్రాల్లో పని చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులు(సహిత విద్య రిసోర్స్ పర్సన్లు) తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com